# వాస్తవం
డెయిలీ.కామ్
ఉన్నది ఉన్నట్లుగా
డిజిటల్ పత్రిక
శుక్రవారం 24.07.2026
ఎడిటర్: ఎం.కృష్ణారెడ్డి(కె.ఆర్)


## బూతులను అలానే ప్రచురించవచ్చా?

కే.ఆర్. పాత్రికేయ పాఠం



11

# ఉద్యమం ఉద్ధృతం
# ఢిల్లీ అష్టదిగ్బంధనం



- మెట్రో స్టేషన్ల మూసివేత
- సెంట్రల్ ఢిల్లీలో మొబైల్ ఇంటర్నెట్ బంద్
- అడుగడుగునా భద్రతాదళాలు, బారికేడ్లు
- ఆంక్షలతో ఇబ్బందుల్లో ఢిల్లీ వాసులు..
- క్యాబ్‌లుబుక్ చేసుకోలేని, డిజిటల్ పేమెంట్లు చేయలేని పరిస్థితి..ఆలజడి రేపటానికి బీజేపీ కుట్రలు : అభిజిత్ దీప్కే

దేశ రాజధాని ఢిల్లీలోని జంతర్‌మంతర్‌లో కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) నిరసన కొనసాగుతోంది. గురువారం భారీ ఎత్తున యువత తరలివచ్చింది. ఢిల్లీ నలుమూలల నుంచేగాక దేశంలోని ఇతర ప్రాంతాల నుంచి కూడా యువతీ యువకులు స్వచ్ఛందంగా వచ్చి చేరుతున్నారు. దీంతో కేంద్రప్రభుత్వం భద్రతా చర్యలను మరింత తీవ్రతరం చేసింది. ప్రదర్శన స్థలం వద్ద భారీ ఎత్తున కేంద్ర బలగాలను మోహరించడమే కాక అడుగడుగునా బారికేడ్లను పలు వరసల్లో ఏర్పాటు చేశారు. పార్లమెంటుకు దారి తీసే పలు మార్గాల్లోనూ బారికేడ్లను నెలకొల్పారు. జంతర్‌మంతర్‌కు యువత రాకను అడ్డుకోవటానికి ఢిల్లీలోని 16 మెట్రోస్టేషన్లను మూసివేశారు.

## లీకేజ్‌పై కఠిన చర్యలు


- క్యాబినెట్‌లో నిర్ణయం
- గత రెండున్నర నెలల్లో అనేక చర్యలు తీసుకున్నాం
- అర్ధరాత్రి ప్రధాని మోదీ వీడియో ప్రకటన



**న్యూఢిల్లీ, జూలై 23 :** దేశవ్యాప్తంగా సంచలనం రేపుతున్న నీట్ పేపర్ లీకేజ్‌పై ప్రధాని మోదీ ఎట్టకేలకు స్పందించారు. నీట్ పేపర్ లీక్‌పై కఠిన చర్యలు ఉంటాయని ప్రధాని మోదీ ప్రకటించారు. నీట్ పేపర్ లీకేజ్ ఘటనపై ప్రధాని మోదీ గురువారం అర్ధరాత్రి ఒక వీడియో ప్రకటన విడుదల చేశారు. 'ఫాస్ట్‌ట్రాక్ కోర్టు ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించా. శుక్రవారం కేంద్ర క్యాబినెట్ సమావేశంలో కీల క నిర్ణయం తీసుకోనున్నాం. పేపర్ లీకేజ్ ఘటనపై గత రెండున్నర నెలల్లో అనేక సమర్థవం తమైన చర్యలు తీసుకున్నాం. ఫాస్ట్‌ట్రాక్ కోర్టు ఏర్పాటుచేయాలని సంబంధిత శాఖలను ఆదేశిం చా' అని చెప్పారు. నీట్ పేపర్ లీక్ కేసులో నిందితులను పట్టుకున్నామని, విద్యార్థుల విద్యా సంవత్సరం వృథా కాకుండా చూడాలన్న ప్రభుత్వ బాధ్యతను తాము నెరవేర్చామని చెప్పారు. దీనికంటే ముందు పరీక్ష లీకేజీ కేసుల్లో సకాలంలో విచారణ జరిపేందుకు ప్రభుత్వం ఫాస్ట్-ట్రాక్ కోర్టులను ఏర్పాటు చేస్తుందని ప్రధాని మోదీ ఎక్స్ వేదికగా గురువారం ప్రకటించారు. ప్రధాని ప్రకటన వెలువడిన కొన్ని గంటలకే ఫాస్ట్ ట్రాక్ కోర్టును ఏర్పాటు చేస్తున్నట్టు ఢిల్లీ హైకోర్టు ప్రకటించింది. పబ్లిక్ పరీక్షల చట్టం (అక్రమ పద్ధతుల నివారణ) పరిధిలోకి వచ్చే నేరాలు, సంబం ధిత కేసులను ఈ ఫాస్ట్ ట్రాక్ కోర్టు విచారిస్తుందని పేర్కొంది.

**న్యూఢిల్లీ, జూలై 23 :** దేశ రాజధాని ఢిల్లీలోని జంతర్‌మంతర్‌లో కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) నిరసన కొనసాగుతోంది. గురువారం భారీ ఎత్తున యువత తరలివచ్చింది. ఢిల్లీ నలుమూలల నుంచేగాక దేశంలోని ఇతర ప్రాంతాల నుంచి కూడా యువతీ యువకులు స్వచ్ఛందంగా వచ్చి చేరుతున్నారు. దీంతో కేంద్రప్రభుత్వం భద్రతా చర్యలను మరింత తీవ్రతరం చేసింది. ప్రదర్శన స్థలం వద్ద భారీ ఎత్తున కేంద్ర బలగాలను మోహరించడమే కాక అడుగడుగునా బారికేడ్లను పలు వరసల్లో ఏర్పాటు చేశారు. పార్లమెంటుకు దారి తీసే పలు మార్గాల్లోనూ బారికేడ్లను నెలకొల్పారు. జంతర్‌మంతర్‌కు యువత రాకను అడ్డుకోవటానికి ఢిల్లీలోని 16 మెట్రోస్టేషన్లను మూసివేశారు. ఆయా స్టేషన్ల వద్ద బలగాలను మోహరించారు. ఫలితంగా నిత్యం రాకపోకలు సాగించే లక్షలాది మంది ఢిల్లీ వాసులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొన్నారు. సాయంత్రం వేళ మూడు స్టేషన్లను మాత్రం తెరిచారు. మిగిలిన వాటిని మూసే ఉంచారు. మరోవైపు, జంతర్‌మంతర్ చుట్టూ 1.5 కి.మీ.ల పరిధిలో సెంట్రల్ ఢిల్లీలోని పలు ప్రాంతాల్లో మొబైల్ ఇంటర్నెట్ సేవలను నిలిపివేశారు. దీంతో క్యాబ్‌లు, ఆటోలను కూడా బుక్ చేసుకోలేక జనం ఎక్కడికక్కడ చిక్కుకుపోయారు. డిజిటల్ పేమెంట్లు చేయలేక ఇబ్బందులకు గురయ్యారు. ఇన్ని అడ్డంకులు సృష్టిస్తున్నా జంతర్‌మంతర్ వద్ద సందడి తగ్గటం లేదు. యువత వస్తూనే ఉంది. 'ధరేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలి', 'వందేమాతరం', 'భారత్‌మాతా కీ జై', 'విప్లవం వర్ధిల్లాలి' వంటి నినాదాల హోరు కొనసాగుతోంది. జంతర్‌మంతర్ వద్ద అలజడి సృష్టించి పోలీసులతో మరోమారు లాఠీచార్జి జరిపించాలన్న కుట్రతో బీజేపీ గూండాలను పంపిస్తోందని సీజేపీ అధ్యక్షుడు అభిజిత్ దీప్కే ఆరోపించారు. ఇటువంటి వ్యక్తులు కనిపిస్తే బయటకు పంపించివేయాలని నిరసనకారులకు పిలుపునిచ్చారు. కొందరు సాధారణ దుస్తుల్లో ఉన్న వాళ్లు కూడా లాఠీలు పట్టుకొని తమ మీద దౌర్జన్యం చేస్తున్నారని, ఒక వ్యక్తి మీద దాడి చేశారని సీజేపీ ప్రతినిధి సౌరవ్‌దాస్ పేర్కొన్నారు. ఈ మేరకు సోషల్‌మీడియాలో ఓ వీడియోను పోస్ట్ చేశారు.

# పాము కాటు వేళ.. జర భద్రం



- పల్లెల్లో పాముకాట్లు..పట్టణాల్లో యాంటీవీనమ్‌లు
- మరణాలను అరికట్టేదెలా?

13

**భారతదేశంలో** ప్రతి వర్షాకాలం ప్రారం భమయ్యే సరికి గ్రామీణ జీవితాన్ని మరో మౌన విపత్తు వెంటాడుతుంది. అది వరదలు కాదు, అంటువ్యాధులు కాదు... పాము కాట్లు. పొలాల్లో పనిచేసే రైతులు, కూలీలు, రాత్రివేళ బయట నిద్రించే ప్రజలు, పశువుల కాపరులు, చిన్నారులు ఈ ప్రమాదానికి ఎక్కువగా గురవుతుంటారు. పాము కాటు వైద్య పరంగా పూర్తిగా చికిత్స చేయగల అత్యవసర పరిస్థితి అయినప్పటికీ, సరైన సమ యంలో చికిత్స అందక ప్రతి సంవత్సరం వేలాది మంది ప్రాణాలు కోల్పోతున్నారు. ఇది ప్రకృతి కారణంగా జరిగే మరణం మాత్రమే కాదు.. ఆరోగ్య వ్యవస్థలోని లోపాలకు కూడా ప్రతిబింబం...పాము కాట్లు ప్రధానంగా గ్రామాల్లోనే జరుగుతుంటే, ప్రాణాలు కాపాడే యాంటీ వీనమ్ ఎందుకు పట్టణ ఆసుపత్రుల్లో మాత్రమే ఉండాలి?గ్రామ పంచాయతీ కార్యాలయం, గ్రామ ఆరోగ్య కేంద్రం లేదా ఆరోగ్య ఉపకేంద్రంలో కనీస యాంటీవీనమ్ నిల్వ ఉండే విధంగా ప్రభుత్వం వ్యవస్థను రూపొందించాలి. ప్రతి గ్రా మానికి ఒక అత్యవసర ఆరోగ్య ప్రణాళిక ఉండాలి. యాంటీవీనమ్‌తో పాటు అవ సరమైన అత్యవసర మందులు, ఆక్సిజన్, ప్రాథమిక జీవరక్షక పరికరాలు కూడా అందుబాటులో ఉండాలి.అయితే యాంటీ వీనమ్ ఒక శక్తివంతమైన ఔషధం. కొందరికి తీవ్రమైన అలర్జీ (అనాఫైలాక్సిస్) వచ్చే అవకాశం ఉంటుంది. అందువల్ల దాన్ని ఇవ్వడానికి సరైన శిక్షణ, అత్య వసర పర్యవేక్షణ అవసరం. కాబట్టి ప్రతి గ్రామంలో శిక్షణ పొందిన ఆరోగ్య సిబ్బంది లేదా గుర్తింపు పొందిన వైద్య సిబ్బంది ఉండే విధంగా ప్రభుత్వం ప్రత్యేక కార్యక్ర మాలు చేపట్టాలి.

# రాష్ట్రంపై ఎల్‌నినో ఎఫెక్ట్

- ప్రతి వర్షం చుక్కను కాపాడుకోవాలి
- ఎల్‌నినో ప్రభావంతో రాష్ట్రంలో తీవ్ర వర్షాభావ పరిస్థితులు
- సాగు,తాగునీటికి సమస్య వచ్చే అవకాశం
- ఆరుతడి పంటలు వేయాలి
- మంత్రి పొన్నం ప్రభాకర్

**సిద్దిపేట, జులై 23 :** ఎల్‌నినో ప్రభావంతో రాష్ట్రంలో తీవ్ర వర్షాభావ పరిస్థితులు ఏర్పడ్డాయని తెలంగాణ మంత్రి పొన్నం ప్రభాకర్ వ్యాఖ్యానించారు. గురువారం సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ ఐఓసీ కార్యాలయంలో సిద్దిపేట, కరీంనగర్, హనుమకొండ జిల్లాల కలెక్టర్లు, అధికారులతో ఎల్‌నినో ప్రభావంపై మంత్రి పొన్నం ప్రభాకర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి హుస్నాబాద్ నియోజకవర్గంలోని ఏడు మండలాల అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడారు. గ్రామీణ ప్రాంతాల్లో అధికారులు క్షేత్రస్థాయిలో ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. స్వేచ్ఛగా ఎలాంటి ఒత్తిడి లేకుండా ప్రభుత్వ కార్యక్రమాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలని మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశించారు. భవిష్యత్తులో తాగునీటికి సంబంధించి ప్రధాన సమస్య వచ్చే అవకాశం ఉందని తెలిపారు. వచ్చే జూన్ వరకు వర్షాలు లేవని శాస్త్రవేత్తలు చెబుతున్నారన్నారు. పశువులకు పశుగ్రాసం ఇబ్బందులు తలెత్తకుండా రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. వ్యవసాయానికి సంబంధించి కరవు పరిస్థితిలో ఆరుతడి



పంటలు వేయాలని అన్నదాతలకు సూచిస్తున్నామని అన్నారు. గ్రౌండ్ వాటర్ రోజురోజుకూ పడిపోతోందని.. దీనిని పెంచేందుకు ప్రత్యేక యాక్షన్ ప్లాన్ ద్వారా ముందుకెళ్లాలని దిశానిర్దేశం చేశారు. వీబీజీ రాంజీ ఉపాధి హామీ పథకం కింద ఇంకుడు గుంతలు తవ్వే అవకాశం ఉందని వెల్లడించారు. ప్రతి వర్షం చుక్కను కాపాడుకోవాలని మంత్రి పొన్నం ప్రభాకర్ సూచించారు.

# వైభవ్ రికార్డు హాఫ్ సెంచరీ

ఎట్టకేలకు టీమిండియాకు తొలి విజయం



14లో..

## ఇందిరమ్మ టవర్స్‌పై బీఆర్ఎస్ విష ప్రచారం : పొంగులేటి



**హైదరాబాద్, జులై 23:** డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు విక్రయిస్తున్నారన్న ప్రచారంలో అవాస్తవం లేదని గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఇందిరమ్మ టవర్స్‌పై బీఆర్ఎస్ పార్టీ విష ప్రచారం చేస్తోందని మండిపడ్డారు. పేదల జీవితాలతో రాజకీయాలు చేయొద్దంటూ ఆ పార్టీ నేతలను మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి హితవు పలికారు. గురువారం తెలంగాణ సచివాలయంలో గృహ నిర్మాణ శాఖ ఉన్నతాధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ.. పేదలకు ఇళ్లు కడితే బీఆర్ఎస్ పార్టీకి ఎందుకంత అభ్యంతరం? అని ప్రశ్నించారు. పదేళ్లలో బీఆర్ఎస్ పార్టీ చేయలేని పని కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తోందని స్పష్టం చేశారు. రూ. 40 నుంచి రూ. 60 లక్షల విలువైన ఫ్లాట్‌కు.. లబ్ధిదారుడి వాటా కేవలం రూ. 6 లక్షలు మాత్రమేనని (మిగతా 14లో..)

# ఇంకుడు గుంతలు, సోక్ పిట్ పనుల ప్రారంభం



## జడ్పీ సీఈఓ నాగలక్ష్మి ప్రారంభించారు
## తెలంగాణ జలసిరి లక్ష్యాలు త్వరగా పూర్తి చేయాలని ఆదేశం

వాస్తవం : చర్ల

తెలంగాణ జలసిరి కార్యక్రమంలో భాగంగా చర్ల మండల పరిధిలోని ఆర్ కొత్తగూడెం పంచాయతీలో డ్రైన్ అండ్ సోక్ పిట్ పనులను జిల్లా పరిషత్ సీఈఓ నాగలక్ష్మి గురువారం ప్రారంభించారు.అనంతరం దానవాయి పేటలోని ఎంపీయూ పీఎస్ పాఠశాలలో కమ్యూనిటీ సోక్ పిట్ ను ప్రారంభించి మొక్కలు నాటారు.ఈ సందర్భంగా సీఈఓ నాగలక్ష్మి మాట్లాడుతూ, తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన తెలంగాణ జలసిరి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, వీబీజీ రాంజీ పథకం కింద ఇచ్చిన టార్గెట్లను నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.జలసిరిలోని 4 ప్రధాన అంశాలు:1. ఇంటింటికి ఇంకుడు గుంత 2. సామూహిక ఇంకుడు గుంత 3. ఊట కుంటలు 4. బోర్వెల్ రీఛార్జ్ వర్క్ వర్షపు నీటిని ఒడిసిపట్టి భూగర్భ జలాలను పెంచడమే ఈ పథకం ప్రధాన ఉద్దేశమని, ప్రతి గ్రామంలో ప్రజల భాగస్వామ్యంతో పనులు జరగాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఏదయ్య, ఎంపీ ఓ మూర్తి, పి ఆర్ ఏ ఈ వాసుదేవ్, ఆర్ కొత్తగూడెం సర్పంచ్ తుర్రం రవికుమార్, ఉప సర్పంచ్ కాపుల కృష్ణార్జున, వార్డు మెంబర్ కనితి రజిని,పంచాయతీ కార్యదర్శి శోభారాణి, ఫీల్డ్ అసిస్టెంట్ కనకమ్మ తదితరులు పాల్గొన్నారు.

# విలేఖరులపై దాడులు సిగ్గు చేటు

## మీడియాపై దాడికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి
## టియుడబ్ల్యూజే నాయకుల డిమాండ్



వాస్తవం : రాజేంద్రనగర్

ఆందోళనలు, ప్రజా ఉద్యమాలు, నిరసనలు ప్రజాస్వామ్య హక్కులని వాటి ముసుగులో విధి నిర్వహణలో ఉన్న పత్రికా, మీడియా ప్రతినిధులపై దాడులు చేయడం సిగ్గుచేటని టియూడబ్ల్యూజే (హెచ్ 143) రంగారెడ్డి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఉప్పరి శేఖర్ సాగర్, గాదం రమేష్, కోశాధికారి పి.వెంకటేష్‌లు అన్నారు. బుధవారం హైదరాబాద్‌లోని బీజేపీ రాష్ట్ర కార్యాలయం వద్ద చోటుచేసుకున్న ఉద్రిక్త పరిస్థితులను చిత్రీకరించేందుకు వెళ్లిన మీడియా ప్రతినిధులపై కొందరు రాళ్లతో దాడి చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ప్రజలకు, ప్రభుత్వాలకు మధ్య వారధిగా నిలుస్తూ, అన్ని రాజకీయ పార్టీల కార్యకలాపాలను నిష్పక్షపాతంగా ప్రజలకు చేరవేస్తున్న జర్నలిస్టులపై తరచూ దాడులు జరగడం ఆందోళనకరమన్నారు.ప్రజాస్వామ్యంలో నాలుగో స్తంభంగా ఉన్న మీడియా, పత్రికా విలేకరులపై దాడులు జరుగడం విచారకరమన్నారు. విలేకరులపై దాడులకు పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# విద్యార్థుల అభ్యాసన సామర్థ్యాలు మెరుగు పడాలి

## ఎంఈఓలు, హెచ్ ఎంలతో సమీక్ష
## ప్రతి విద్యాలయాన్ని క్రమం తప్పకుండా తనిఖీ చేయాలి
## రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్



వాస్తవం : రాజన్న సిరిసిల్ల ప్రతినిధి

ప్రభుత్వ విద్యాలయాల్లోని విద్యార్థుల అభ్యాసన సామర్థ్యాలు మరింత మెరుగు పడాలని రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు.పర్ఫామెన్స్ గ్రేడింగ్ ఇండెక్స్ పై జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్.. జిల్లా విద్యాశాఖ అధికారి మొండయ్య, కో ఆర్డినేటర్లతో కలిసి జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో గురువారం సమీక్ష సమావేశం నిర్వహించారు.పీజీఐ లో భాగంగా జిల్లాకు వివిధ అంశాల్లో వచ్చిన గ్రేడింగ్, పాయింట్స్ తదితర విషయాలపై ఆరా తీశారు. ఈ సందర్భంగాజిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. .. విద్యార్థుల అభ్యాసన సామర్థ్యాలు మరింత మెరుగు పడేలా ఒక ప్రణాళిక రూపొందించాలని, దానికి అనుగుణంగా ముందుకు వెళ్లాలని ఆదేశించారు. ఇంగ్లీష్, మ్యాథ్స్, సైన్స్ తదితర పాఠ్యాంశాల్లో ప్రతిభ చూపేలా, విద్యార్థులు అన్ని ప్రశ్నలకు సమాధానాలు చెప్పేలా, రాసేలా తీర్చిదిద్దాలని సూచించారు. జిల్లా విద్యాధికారి తమ పరిధిలోని మండల విద్యాధికారులు, కాంప్లెక్స్ హెచ్ ఎంలతో సమీక్ష సమావేశాలు నిర్వహించాలని ఆదేశించారు. మండల విద్యాధికారులు, కాంప్లెక్స్ హెచ్ ఎంలు షెడ్యూల్ ప్రకారం తమ పరిధిలోని అన్ని విద్యాలయాల్లో తనిఖీ చేసి.. ఆ వివరాలు నమోదు చేయాలని తెలిపారు. టీచర్ల ట్రైనింగ్ వివరాలు, అన్ని విద్యాలయాల్లో కంప్యూటర్లు, ట్యాబ్ లు, ఇంటర్నెట్ కనెక్షన్, ఐ ఎఫ్ బీ ప్యానెల్స్, టాయిలెట్స్, తరగతి గదులు, మైదానం, ఇతర మౌలిక సదుపాయాల పూర్తి సమాచారాన్ని ఆన్లైన్లో నమోదు చేయాలని ఆదేశించారు.అన్ని విభాగాల్లో ఉత్తమ పనితీరు చూపాలని, విద్యా రంగంలో జిల్లాలో మెరుగైన స్థానంలో ఉండేలా ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ సూచించారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాధికారి మొండయ్య, కో ఆర్డినేటర్లు, తదితరులు పాల్గొన్నారు.

# హెచ్‌పీవీ టీకా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

## జిల్లా వైద్యాధికారి డాక్టర్ జి ఏంజెలా ఆల్ఫ్రేడ్





వాస్తవం : వేములవాడ

జిల్లాలో హెచ్ పీవీ టీకా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని రాజన్న సిరిసిల్ల జిల్లా వైద్యాధికారి డాక్టర్ జి ఎంజేలా అల్ఫ్రేడ్ పిలుపునిచ్చారు.వేములవాడ మండలం చీర్లవంచ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని గురువారం సందర్శించి వైద్య సేవలు, హెచ్‌పీవీ టీకా కార్యక్రమం, సీజనల్ వ్యాధుల నివారణ చర్యలను డాక్టర్ ఎంజేలా అల్ఫ్రేడ్ సమీక్షించారు.ఈ సందర్భంగా ఎంజేలా అల్ఫ్రేడ్ మాట్లాడుతూ.... అర్హులైన బాలికలకు హెచ్‌పీవీ టీకాను లక్ష్యానికి అనుగుణంగా 100 శాతం పూర్తి చేసేలా ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని సూచించారు. టీకాపై ప్రజల్లో ఉన్న అపోహలను నివృత్తి చేస్తూ అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, ప్రతి అర్హురాలికి టీకా అందేలా ఆశా, ఏఎన్ఎం, ఆరోగ్య సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు.ప్రస్తుతం వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని డెంగ్యూ, మలేరియా, చికున్‌గున్యా, వైరల్ జ్వరాలు, అతిసార వ్యాధుల నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని సూచించారు.ప్రతి మంగళవారం, శుక్రవారం డ్రై డే కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహిస్తూ పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలని, జ్వరాలతో బాధపడుతున్న వారికి వెంటనే పరీక్షలు నిర్వహించి అవసరమైన వైద్య సేవలు అందించాలని తెలిపారు. ప్రజలకు వ్యక్తిగత పరిశుభ్రత, ఇంటి పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించాలని సూచించారు.అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని రికార్డులు, మందుల నిల్వలు, ఓపీ సేవలు, ప్రయోగశాల సేవలను పరిశీలించి, ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించేలా సిబ్బంది కృషి చేయాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో చీర్లవంచ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ శరణ్య, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

# కేటీఆర్ సమక్షంలో బిఆర్ఎస్‌లో చేరిన సీనియర్ నాయకుడు మధుబాబు



వాస్తవం : రాజేంద్రనగర్

బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సమక్షంలో నియోజకవర్గ ఇన్చార్జ్ పట్లోళ్ల కార్తీక్ రెడ్డి నేతృత్వంలో అత్తాపూర్ డివిజన్ సీనియర్ నాయకుడు మధుబాబు బిఆర్ఎస్ లో చేరారు. కేటీఆర్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా మధుబాబు మాట్లాడుతూ... కాంగ్రెస్‌లో చేరి సేవాదళ్ సభ్యునిగా పనిచేశానని తెలిపారు. కాంగ్రెస్ అవలంబిస్తున్న విధి విధానాలు నచ్చక సొంతగూడు బిఆర్ఎస్ లో చేరానని పేర్కొన్నారు. ప్రజలు అభివృద్ధిని కోరుకుంటున్నారని చెప్పారు. డివిజన్ పరిధిలో బిఆర్ఎస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని అన్నారు. రాబోవు ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ గెలుపే ధ్యేయంగా కార్యకర్తలతో కలిసి ముందుకు వెళ్తామని సూచించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

# నాట్లేసిన విద్యార్థులు..వ్యవసాయంపై అవగాహన

వాస్తవం : చందుర్తి

చందుర్తి మండల కేంద్రంలోని పీఎం శ్రీ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థిని విద్యార్థులు గురువారం వరి పొలంలో నాట్లు వేశారు.వ్యవసాయ పద్ధతులపై విద్యార్థులకు ప్రత్యక్ష అనుభవం -- వరి నాట్ల క్షేత్ర పర్యటన నిర్వహించారు.విద్యార్థులకు వ్యవసాయ పద్ధతులు, ముఖ్యంగా వరి నాట్ల విధానం గురించి ప్రత్యక్ష అనుభవం కల్పించారు.ఈ సందర్భంగా రైతుల మార్గదర్శకత్వంలో విద్యార్థులు స్వయంగా వరి నాట్లు నాటుతూ వ్యవసాయ ప్రక్రియను ఎంతో ఆసక్తిగా పరిశీలించారు. నేల తయారీ, నారు పెంపకం, వరి నాట్ల విధానం, నీటి నిర్వహణ, రైతులు ఎదుర్కొనే కష్టాలు వంటి అంశాలను ప్రత్యక్షంగా తెలుసుకున్నారు.ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో వ్యవసాయం పట్ల గౌరవ భావం, రైతుల శ్రమ విలువ, ప్రకృతి పరిరక్షణ, అనుభవాత్మక అభ్యాసం వంటి విలువలు పెంపొందించడమే ప్రధాన లక్ష్యంగా నిర్వహించారు. వ్యవసాయ సాగు పద్ధతి పై విద్యార్థులు నాట్లు వేయడం పట్ల ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు అభినందించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వేముల సుజాత, ఉపాధ్యాయులు రాచకొండ ప్రసాద్, రాకం రవి కుమార్, కాపిల్ల నరేష్, స్వప్న, శైలజ, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



# గౌడల రాష్ట్ర ఆత్మీయ సమావేశాన్ని విజయవంతం చేయాలి

గిలకత్తుల రమేష్ గౌడ్

వాస్తవం : తిరుమలగిరి



ఈనెల 26న సూర్యాపేట జిల్లా కేంద్రం ఎస్ఎస్ గార్డెన్ లో జరగబోయే సర్వాయి పాపన్న గీత కార్మిక సంఘం సాంస్కృతిక విభాగం రాష్ట్ర ఆత్మీయ సమావేశాన్ని విజయవంతం చేయాలని సాంస్కృతిక విభాగం రాష్ట్ర అధ్యక్షులు గిలకత్తుల రమేష్ గౌడ్ పిలుపునిచ్చారు. రాష్ట్రంలో ఉన్నటువంటి గౌడలకు అన్యాయం చేస్తూ రాజకీయంగా ఆర్థికంగా అణిచివేస్తూ వస్తున్నటువంటి ఈ ప్రభుత్వాలను ఎండగట్టే రోజులు వచ్చాయని రాజ్యంలో మా వాటా మాకు కావాలని పోరాడే సమయం ఆసన్నమైందన్నారు. రాష్ట్రంలో గౌడల కు జరుగుతున్నటువంటి అన్యాయాన్ని దృష్టిలో పెట్టుకొని ఎప్పటికప్పుడు ఉద్యమాలు చేస్తున్నటువంటి సంఘానికి అందరూ సపోర్ట్ గా ఉండి న్యాయం జరిగేంతవరకు పోరాడమే ఈ యొక్క సంఘం ఉద్దేశమని తెలియజేయడం జరిగింది. సాంస్కృతిక విభాగం రాబోయే రోజుల్లో రాష్ట్రంలో అన్ని జిల్లాలలో తమ గొంతులతో ప్రజలను, గౌడలను ఏకం చేస్తూ రావాల్సిన హక్కుల కోసం ప్రతి జిల్లాలో దీక్ష కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి ముందుకు సాగుతుందని తెలియజేస్తూ సాంస్కృతిక విభాగం ఆత్మీయ సమావేశాన్ని అందరూ కూడా విజయవంతం చేయాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సర్వాయి పాపన్న గీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు కోడూరి పరశురామ్ గౌడ్, రాష్ట్ర కమిటీ పెద్దలు ఉమ్మడి నల్గొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు అదేవిధంగా రాష్ట్రం నలుమూలల నుండి గౌడ కళాకారులందరూ ఈ కార్యక్రమానికి విచ్చేసి విజయవంతం చేయాలని కోరారు.

# ఎల్‌నినో ప్రభావితంపై రైతులకు అవగాహన

వాస్తవం : చందుర్తి

చందుర్తి మండల కేంద్రంలోని రైతు వేదిక లో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో గురువారం ఎల్ నినో ప్రభావం-ప్రత్యామ్నాయ పంటల సాగు అనే అంశంపై రైతులకు అవగాహన కల్పించారు. ముఖ్యంగా వరి సాగు తగ్గించి ఆరుతడి పంటలైన పెసర,కంది,మినుము ఆయిల్ ఫామ్, ఇతర కూరగాయలు ఆకు కూరలు సాగు వేసుకోవాలని రైతులకు వివరించారు.ఎల్ నినో ప్రభావం వల్ల వర్ష పాతం లోటు, నీరు లభ్యత తగ్గి పంటలు ఎండిపోయే ప్రమాదం ఉందని, వరి వేసే రైతులు వీలైనంత తగ్గించి నీటి అవసరం తక్కువ ఉండే పంటలు వేయాలని సూచించారు.బోర్ వెల్ రీఛార్జ్ కొరకు చుట్టూ నీటి కుంట నిర్మించుకోవడం ద్వారా దీర్ఘకాలిక భూగర్భ జల వినియోగం పెరుగుతుందని తెలియజేశారు.వర్ష జలాన్ని ఒడిసి పట్టి నీరు నిల్వ చేయడం కొరకు ఫారం పాండ్స్ నిర్మించుకోవాలని వివరించారు. పంచాయతీ రాజ్ శాఖ నుండి దానికి గల ప్రభుత్వ సబ్సిడీ వివరించారు.ఈ కార్యక్రమం లో చందుర్తి గ్రామపంచాయతీ సర్పంచ్ పులి సత్యం గౌడ్, ఉప సర్పంచ్ బత్తుల క్రాంతి, ఆత్మ కమిటీ చైర్మన్ ముకుంద రెడ్డి, తహశీల్దార్ భూపతి, ఎంపీడీవో ఎల్ రాధ, మండల వ్యవసాయ అధికారి సిహెచ్ దుర్గరాజు, ఇరిగేషన్ అసిస్టెంట్ ఇంజనీర్ మయూరి, ఏఈవో ప్రవీణ్, గ్రామ పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్,ప్రజాప్రతినిధులు,అధికారులు, రైతులు పాల్గొన్నారు.



# యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఎంపీ చామల పుట్టిన రోజు వేడుకలు

వాస్తవం : తిరుమలగిరి

తిరుమలగిరి మండల కేంద్రంలో యువజన కాంగ్రెస్ సూర్యాపేట జిల్లా ఉపాధ్యక్షులు కందుకూరి అంబేద్కర్ ఆధ్వర్యంలో భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి జన్మదిన వేడుకలను బాణాసంచా పేల్చి, కేక్ కోసి ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్లమెంటు సభ్యులు చామల కిరణ్ రెడ్డి పేదల పెన్నిధి అన్నారు. తన పార్లమెంటు పరిధిలోని సమస్యలను పరిష్కరించడం కోసం నియోజక వర్గాలల్లో తనదైన ముద్రవేస్తూ, ఆపద వస్తే అన్న అంటే నేను ఉన్నా అని చెప్పి పార్టీ కార్యకర్తల్లో మనో ధైర్యం నింపే మహోన్నత నాయకుడని కొనియాడారు. అనంతరం జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు దారూరి యోగానంద చార్యులు మాట్లాడుతూ భువనగిరి పార్లమెంట్ సభ్యులు గుండె ధైర్యం గల్లా నాయకుడని ప్రజా సంక్షేమ కోసం రాజీలేని పోరాటం ఆయన సంకల్పానికి నిదర్శనమన్నారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాలకుర్తి రాజయ్య, టీపీసీసీ రాష్ట్ర నాయకులు పరెపాటి యుగంధర్, తిరుమలగిరి, నాగారం, అర్వపల్లి మండలాధ్యక్షులు ఎల్సోజు నరేష్, తొడుసు లింగయ్య, మోరపాక సత్యం, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎర్ర యాదగిరి, వివిధ గ్రామాల సర్పంచ్ లు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# హాక ఎరువుల దుకాణంలో అధిక ధరలకు యూరియా విక్రయాలు


పేద రైతుల నెత్తిన మరింత భారం

ప్రభుత్వం తెచ్చిన యాప్ తో రైతుకు మరింత తిప్పలు

రైతులు రోడ్డెక్కే దాకా అధికారులు పట్టించుకోరా

వాస్తవం : మాడుగుల

వ్యవసాయ సీజన్‌లో యూరియా ఎరువులకు డిమాండ్ పెరగడంతో కొందరు ఎరువుల విక్రయదారులు రైతుల నుంచి అధిక ధరలు వసూలు చేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రభుత్వం నిర్ణయించిన ఎంఆర్పీ ధరను పక్కనబెట్టి అధిక ధరలకు యూరియా విక్రయించడం రైతుల్లో తీవ్ర ఆందోళనకు గురిచేస్తోంది.ఇర్విన్ గ్రామానికి చెందిన రైతులు కొప్పుల వెంకటయ్య, కొప్పుల పార్వతమ్మ మాట్లాడుతూ,ఇర్విన్ గ్రామానికి చెందిన హాక డిస్ట్రిబ్యూటర్ ఎరువుల ఫ్రాంచైజ్ ఉన్నప్పటికీ. ఎంఆర్పీ రూ.266గా ఉన్న యూరియా బస్తాను తమకు రూ.300 చొప్పున విక్రయించారని ఆరోపించారు.ఒక్కో బస్తాపై రూ.34 అదనంగా చెల్లించాల్సి వచ్చిందని, రైతు ఫోన్ పే నుండి ఎరువుల షాప్ డీలర్ అకౌంట్ కి యూపీఐ. ఫోన్ పే చేశానని సాగు ఖర్చులు ఇప్పటికే పెరిగిన పరిస్థితిలో ఈ అదనపు భారం తమను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తోందని ప్రభుత్వం తెచ్చిన ఎరువుల విక్రయాల యాప్ రైతులకు మరింత భారంగా మారిందని రైతులకు ఎరువులు బుక్ చేసుకోవడానికి రాక వేరే దిక్కు లేక బ్లాక్లో ఎరువులు కొంటున్నారని.వారు ఆవేదన వ్యక్తం చేశారు. మండలంలో ఈ ఒక్క షాప్ కాదు ప్రతి షాపులో ఇదే తంతు నడుస్తుందని. చాలామంది రైతులు.తమ ఆవేదన వ్యక్తం.చేస్తున్నారు ప్రభుత్వం నిర్ణయించిన ధర కంటే ఎక్కువకు యూరియా విక్రయించడం నిబంధనలకు విరుద్ధమని రైతులు పేర్కొంటున్నారు. వ్యవసాయ శాఖ అధికారులు, సంబంధిత తనిఖీ అధికారులు వెంటనే ఎరువుల దుకాణాల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించి, అధిక ధరలకు విక్రయిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.జిల్లా.మండల వ్యాప్తంగా యూరియా విక్రయాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి,ప్రతి రైతుకు ప్రభుత్వం నిర్ణయించిన ఎంఆర్పీ ధరకే ఎరువులు అందేలా చర్యలు తీసుకోవాలని రైతులు రోడ్డెక్కేదాకా అధికారులు నిర్లక్ష్యం వహించొద్దని రైతులు కోరుతున్నారు.రైతులను ఇబ్బందులకు గురిచేసే అక్రమాలకు అడ్డుకట్ట వేసి, బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.






# రైతులకు గ్రామసభల ద్వారా ఎలినినో ప్రభావంపై అవగాహన కల్పించాలి

**జలసిరి పనులను వేగవంతం చేయాలి**
**ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల పురోగతిపై ప్రత్యేక దృష్టి సారించాలి**
**రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్**
**అధికారులతో టెలీ కాన్ఫరెన్స్**



వాస్తవం : రాజన్న సిరిసిల్ల ప్రతినిధి

ఎల్‌నినో ప్రభావం నేపథ్యంలో జిల్లాలోని రైతులందరికీ గ్రామ సభల ద్వారా స్పష్టమైన అవగాహన కల్పించాలని, ప్రత్యామ్నా య పంటలు సాగుచేసేలా ప్రోత్సహించాలని రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు.ఎల్‌నినో ప్రభా వంపై రైతులతో గ్రామసభలు నిర్వహించడం, జలసిరి కార్య క్రమంలో భాగంగా చేపడుతున్న పనుల గ్రౌండింగ్, పురోగతి, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను వేగవంతం చేయడంపై వ్యవ సాయ, పంచాయతీ రాజ్, గృహనిర్మాణ శాఖల అధికారులతో గురువారం జిల్లా కలెక్టర్ టెలీ కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వ హించారు. ఆయా కార్యక్రమాల పురోగతిని మండలాల వారీ గా తెలుసుకుని, క్షేత్రస్థాయిలో చేపట్టాల్సిన చర్యలపై అధికా రులకు పలు సూచనలు చేశారు.ఎల్‌నినో పరిస్థితుల నేపథ్యం లో జిల్లా వ్యాప్తంగా రైతు గ్రామ సభల ద్వారా జిల్లాలోని రైతులందరికీ ప్రత్యామ్నాయ పంటల సాగు, వర్షపాతం లో టు, భూగర్భ జలాల తగ్గుదల, రిజర్వాయర్లలో వర్షం నీటి సంరక్షణపై పూర్తి స్థాయిలో అవగాహన కల్పించాలని కలెక్టర్ ఆదేశించారు.ప్రతి మండల ప్రత్యేక అధికారి వారానికి కనీసం రెండు గ్రామసభలకు హాజరై రైతులతో నేరుగా మాట్లాడాలని సూచించారు. క్షేత్రస్థాయిలో వ్యవసాయ విస్తరణ అధికారులు రైతులతో సమన్వయం చేసుకుంటూ ఆరుతడి, ప్రత్యామ్నాయ పంటల సాగుపై అవగాహన కల్పించాలని, ఆయా పంటలకు అవసరమైన విత్తనాలు అందుబాటులో ఉన్న విషయాన్ని రైతు లకు తెలియజేయాలని ఆదేశించారు.జలసిరి కార్యక్రమంలో భాగంగా రూపొందించిన యాక్షన్ ప్లాన్ ప్రకారం పనులను వేగవంతంగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ అధికారులను ఆదేశించారు.ఫామ్ పాండ్లు, బోర్‌వెల్ రీచార్జ్, ఇతర అన్ని నీటి సంరక్షణ పనులను పెద్ద సంఖ్యలో గ్రౌండిం గ్ చేసి, వర్షపు నీటిని ఒడిసిపట్టి భూగర్భ జలాలను పెంపొం దించేలా ప్రణాళికాబద్ధంగా చర్యలు చేపట్టాలని సూచించారు. మండలాల వారీగా పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెం ట్లతో సమన్వయం చేసుకుంటూ క్షేత్రస్థాయిలో పనులు వేగంగా జరిగేలా చూడాలని, జలసిరి పనులకు సంబంధించి నూతన ప్రతిపాదనలను త్వరితగతిన సమర్పించాలని కలెక్టర్ సూచించారు.ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల పురోగతిని వేగవం తం చేసేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. మండలాల వారీగా మంజూరైన ఇండ్లు, నిర్మాణాల ప్రస్తుత స్థితిగతులు, పురోగతిపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు.మొదటి దశలో మంజూరైన ఇండ్ల నిర్మాణా లు పూర్తి చేసేందుకు ప్రణాళిక ప్రకారం ముందుకు వెళ్లాల ని, రెండవ విడతలో అర్హులైన, ఇండ్లు నిర్మించుకునేందుకు ఆసక్తిగా ఉన్న లబ్ధిదారులకు ఇండ్లు మంజూరు చేయాలని ఆదేశించారు. ముఖ్యంగా గుడిసెలు, రేకుల ఇళ్లలో నివసిస్తు న్న అర్హులైన లబ్ధిదారులను గుర్తించి ప్రాధాన్యత ఇవ్వాలని స్పష్టం చేశారు. క్షేత్రస్థాయిలో లబ్ధిదారులకు సమస్యలు ఎ దురైతే సంబంధిత అధికారులు సమన్వయం చేసుకుంటూ ప రిష్కరించాలని, నిర్మాణంలో ఉన్న ఇండ్ల పనులను నిరంతరం పర్యవేక్షిస్తూ వేగవంతంగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాల ని కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు.ఈ టెలీ కాన్ఫరెన్స్ లో హౌసింగ్ పీడీ వెంకట మాధవ రావు, డీఆర్ డీఓ లక్ష్మీనా రాయణ, డీఏఓ అఫ్జల్ బేగం, ఎంపీడీఓ లు, మండల వ్యవ సాయ అధికారులు, హౌసింగ్ డీఈ, ఏఈ లు, ఏపీఓలు పా ల్గొన్నారు.

## ధర్నా కార్యక్రమం నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు మనోజ్ కుమార్ యాదవ్



వాస్తవం : జూబ్లీహిల్స్

సికింద్రాబాద్ డీసీసీ అధ్యక్షులు దీపక్ జాన్ సూచనలతో జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే వి. నవీన్ యాదవ్ ఆదేశాల మేరకు, గురువారం కృష్ణకాంత్ పార్క్ సమీపంలో ఏజీ కాలనీ డివిజన్ అధ్యక్షులు, డివిజన్ లోని కాలనీ సమస్యలపై అవగాహన ఉ న్న మనోజ్ కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, ఏజీ కా లనీ డివిజన్ నాయకులు, మహిళా కాంగ్రెస్, యూత్ కాం గ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్ర మాన్ని విజయవంతం చేశారుఈ కార్యక్రమంలో మక్బుల్, అజామ్, మల్లేష్ గౌడ్, రాణి, అక్బర్, అహ్మద్, అబేద్, సాయి యాదవ్, యాసిన్, నాసర్, సమీర్, అశోక్, సునీల్, జబ్బార్, షౌకత్ అలీ, మసూద్, సందీప్, శ్రీనివాస్, రాహుల్, అంజలి, షెహబాజ్, కృష్ణ, షబ్బీర్, శివ, యూత్ కాంగ్రెస్ నాయకులు, ఖాలిద్, అక్బర్, రాము, అజ్జు, వినయ్, ఘౌస్, సజ్జాద్ , కా ర్యకర్తలు పాల్గొన్నారు.

జర్నలిస్టు సంక్షేమ సంఘం
Red 914/2015
జర్నలిస్టు సంక్షేమమే పరమావధిగా
జర్నలిస్టు హక్కుల కోసం....
వాళ్ల ప్రగతి కోసం... పత్రికా స్వేచ్ఛ కోసం...
సభ్యత్వ నమోదు కోసం సంప్రదించండి సెల్ నెం:: 9618616110

## కుత్బుల్లాపూర్ నియోజకవర్గ అభివృద్ధి పనులపై సమీక్షా సమావేశం

**కుత్బుల్లాపూర్ జోన్ ఇంజనీరింగ్ శాఖా ఉన్నతాధికారులతో బీఆర్ఎస్ ఎల్పీ విప్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ సమీక్ష సమావేశం**



వాస్తవం : కుత్బుల్లాపూర్ ఆర్ సీ

కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో సుమారు రూ.20 కోట్ల వ్యయంతో చేపడుతున్న అభివృద్ధి పనులను వేగవంతంగా, నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా పూర్తి చేయాలని బీఆ ర్ఎస్ ఎల్పీ విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ సంబంధిత శాఖల ఉన్నతాధికారులను ఆదేశించారు.ఈ సం దర్భంగా పేట్ బషీరాబాదు లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాల యంలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో నియోజకవర్గం లోని రహదారుల నిర్మాణం, విద్యుత్ సేవలు, పారిశుద్ధ్య నిర్వ హణ, పార్కుల అభివృద్ధి, వీధి దీపాల ఏర్పాటు, వర్షాకాలం లో ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా చేపట్టాల్సిన ముం దస్తు చర్యలు, అలాగే పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనుల పురోగతిపై అధికారులతో ఎమ్మెల్యే సమగ్రంగా సమీక్షించారు. ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ప్రతి అభివృద్ధి పనిని నిర్ణీత గడువులోపు పూర్తి చేయాలని, పనుల నాణ్యత విషయంలో ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీ పడవద్దని అధికారుల ను ఆదేశించారు. ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులు, సమస్యల పై వెంటనే స్పందించి పరిష్కార చర్యలు చేపట్టాలని, క్షేత్రస్థా యిలో నిరంతర పర్యవేక్షణ నిర్వహించాలని సూచించారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గ సమగ్ర అభివృద్ధే తమ ప్రధాన లక్ష్యమని పేర్కొన్న ఎమ్మెల్యే కేపీ వివేకానంద్, మంజూరైన నిధులను సమర్థవంతంగా వినియోగించి ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు అందించేందుకు నిరంతరం కృషి చే స్తున్నామని తెలిపారు.ఈ సమీక్ష సమావేశంలో సంబంధిత శాఖల ఉన్నతాధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రైతులు ప్రత్యామ్నాయ పంటలను ఎంచుకోవాలి

**వ్యవసాయ అధికారిని డి.అరుణ కుమారి**




వాస్తవం : మాడుగుల

మాడుగుల మండలం కేంద్రంలో మండల స్థాయిలో రైతు వేది కలో ప్రత్యామ్నాయ పంటల అవగాహన కార్యక్రమం నిర్వహిం చడం జరిగింది.మండల స్థాయి అధికారులు ఎంపిడిఓ.అన్ని గ్రామాల సర్పంచులు పంచాయతీ కార్యదర్శులు మహిళా సం ఘాల వివో లు.రైతులు హాజరయ్యారు ఇట్టి కార్యక్రమంలో ఎ ల్లినో ప్రభావంతో పంటలపై చాలా తీవ్రమైన పరిణామాలు ఎ దుర్కోవాల్సి వస్తుందని వరి సాగు చాలావరకు తగ్గించుకోవాలని నీటి వసతి ఉన్న రైతులు తక్కువ రోజుల్లో పంట చేతికి వచ్చే కూరగాయలు మినుములు సజ్జలు కందులు జొన్నలు తదితరమై న పంటలు సాగు చేసుకోవాలని ఒక ఎకరా వరి సాగు చేసే నీటితో రెండున్నర ఎకరాలు ఇతర పంటలు వేసుకోవచ్చు అని సూచించడం జరిగింది అంతేకాకుండా ఇప్పటి వరకే వేసిన పత్తి పంటపై ఎల్లినో ప్రభావం పడకుండా రైతులు తేమ సంరక్షణ చర్యలు చేపట్టాలని అంతేకాకుండా కలుపు తెగుళ్ల పురుగులను గమనించుకుంటూ ఆర్థిక నష్ట పరిమితి దాటినప్పుడు మందులు పిచికారి చేయాలని రైతులకు గ్రామ గ్రామాన అవగాహన కల్పిం చాలని సమస్త సర్పంచులను కోరడమైనది అంతేకాకుండా తక్కువ నీటితో నీటి సంరక్షణ కార్యక్రమాలను ఏపీఓ వివరించడం జరి గింది కూరగాయల సాగుపై హార్టికల్చర్ విస్తరణ అధికారి సీతా రాం సమావేశంలో డ్రిప్పు స్ప్రింక్లర్లు.కూరగాయల సాగుపై వివ రించడం జరిగింది.

# వక్ఫ్ ఆస్తులు, భూముల పరిరక్షణపై దృష్టి సారించాలి

## జిల్లా అదనపు కలెక్టర్ గడ్డం నగేష్



వాస్తవం : సిరిసిల్ల

రాజన్న సిరిసిల్ల జిల్లాకు సంబంధించిన వక్ఫ్ ప్రొటెక్షన్ అండ్ కోఆర్డినేషన్ కమిటీ సమావేశం గురువారం, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ ఛాంబర్‌లో నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా వక్ఫ్ ఇన్‌స్పెక్టర్ మాట్లాడుతూ...జిల్లాలోని వక్ఫ్ ఆస్తులు, భూములు వాటికి సంబంధించిన సమస్యల వివరాలను సమావేశం దృష్టికి తీసుకువచ్చారు. వక్ఫ్ ఆస్తుల పరిరక్షణకు అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ అధికారులను ఆదేశించారు. భూ వివాదాలు తలెత్తిన సందర్భంలో సంబంధిత అధికారులను సంప్రదించాలని సూచించారు.జిల్లా వక్ఫ్ కమిటీకి చెందిన ఎన్జీవో సభ్యుడు, మహిళా సభ్యురాలు, న్యాయవాది సభ్యులు మాట్లాడుతూ...ప్రస్తుతం ఉన్న వక్ఫ్ వివాదాలను సమావేశం దృష్టికి తీసుకువచ్చి, వాటి పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్‌ను కోరారు. దీనిపై అదనపు కలెక్టర్ సంబంధిత అధికారులకు తగిన ఆదేశాలు జారీ చేసి, సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ఈ సమావేశంలో డిప్యూటీ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్, డీఆర్‌ఓ, సిరిసిల్ల ఆర్డీఓ, వేములవాడ ఆర్డీఓ, సిరిసిల్ల మున్సిపల్ కమిషనర్, వేములవాడ మున్సిపల్ కమిషనర్, మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి జి కుమారస్వామి, అసిస్టెంట్ డైరెక్టర్ సిరిసిల్ల, సబ్-రిజిస్ట్రార్, వక్ఫ్ కమిటీ ఎన్జీవో సభ్యుడు, మహిళా సభ్యురాలు, న్యాయవాది సభ్యుడు, రాజన్న సిరిసిల్ల జిల్లా వక్ఫ్ ఇన్‌స్పెక్టర్, మైనారిటీ సంక్షేమ శాఖ సిబ్బంది మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా బోనాలు నిర్వహించాలి



## తోకల శ్రీనివాస్ రెడ్డి

వాస్తవం : రాజేంద్రనగర్

బోనాల పండుగను అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు తగు ఏర్పాట్లను చేయాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, నియోజకవర్గ ఇన్చార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి ఆలయ కమిటీ సభ్యులకు, అధికారులకు సూచించారు. మైలార్దేవ్‌పల్లి డివిజన్ ప్రగతి కాలనీలో తోపాటు పలు అమ్మవారి దేవాలయాలలో జరుగుతున్న ఏర్పాట్లను కమిటీ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా వసతులను కల్పించాలని ఆయన అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ అధ్యక్షుడు కృష్ణ యాదవ్, రావుల భాస్కర్, ప్రతాపరెడ్డి, దాసు, చిన్న, జంగయ్య యాదవ్, సురేష్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ హయాంలో చేసిన పనులపై కాంగ్రెస్ కక్ష గట్టింది

## అధికారంలోకి వచ్చి 30 నెలలైనా పెండింగ్ పనులు పూర్తి చేయలే

## బీఆర్ఎస్ నియోజకవర్గ అధికార ప్రతినిధి మల్లికార్జున్ రెడ్డి



వాస్తవం : హుస్నాబాద్

కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి 30 నెలలైనా బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో చేసిన పెండింగ్ పనులు పూర్తి చేయకుండా తాత్సారం చేస్తున్నదని నియోజకవర్గ అధికార ప్రతినిధి మల్లికార్జున్ రెడ్డి ఆరోపించారు. గురువారం పాత ఎమ్మార్వో కార్యాలయ స్థలంలో చేపడుతున్న ఇంటిగ్రేటెడ్ మార్కెట్ ను పూర్తి చేయడం లేదని బీఆర్ఎస్ నాయకులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... 2022 ఫిబ్రవరి లో మాజీ ఎమ్మెల్యే సతీష్ కుమార్, మాజీ మంత్రి హరీష్ రావు లు ఇంటిగ్రేటెడ్ వెజ్ అండ్ నాన్ వెజ్ మార్కెట్ భవనం కు రూ. 2 కోట్ల 70 లక్షలు మంజూరు చేసి పనుల కోసం శంకుస్థాపన చేసిన విషయాన్ని గుర్తు చేశారు.4 సంవత్సరాలు గడుస్తున్నా కూడా పెండింగ్ లో ఉన్న భవనాన్ని పూర్తి చేయకపోవడం వెనక ఉన్న ఆంతర్యం ఏమిటో మంత్రి చెప్పాలన్నారు. ప్రజా ప్రభుత్వం అని మాటల్లో చెప్పడం తప్ప చేతల్లో చూపించడం లేదన్నారు. ప్రజల కోసం చేపట్టిన అభివృద్ధి పనులు ఎందుకు పూర్తి చేయడం లేదని ప్రశ్నించారు? ఈ ప్రదేశంలో చేపలు అమ్ముకునే వ్యాపారులకు కనీస సౌకర్యాలు మున్సిపల్ అధికారులు ఏర్పాటు చేయడం లేదన్నారు. ఇప్పటికైనా మంత్రి పొన్నం ప్రభాకర్ పట్టించుకోని పెండింగ్ లో ఉన్న భవనాన్ని పూర్తి చేయాలన్నారు. ఇందులో నాయకులు చిత్తారి శ్రీనివాస్, యాస శ్రీనివాస్, మేకల వికాస్ యాదవ్, ఐలేని గాల్ రెడ్డి, వ్యాపారులు ముద్రవేణి సుగుణ, చొప్పరి వెంకటయ్య తదితరులు ఉన్నారు.






# స్వీయ సంరక్షణ దినోత్సవంపై అవగాహన

## గుండె జబ్బులు, స్ట్రోక్ నివారణకు ఆరోగ్యకర జీవనశైలిని అలవర్చుకోవాలి






వాస్తవం : హుస్నాబాద్

స్వీయ సంరక్షణ అనేది ఏదో ఒక రోజు చేసేది కాదు. 7 రోజులు , రోజుకు 24 గంటలు చేసే ప్రక్రియ. అందుకే 24/7 నిరంతరం ఆరోగ్యం బాగా ఉండేలా చూసుకోవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిది. జులై24 అంతర్జాతీయ స్వీయ సంరక్షణ దినోత్సవాన్ని పురస్కరించుకుని హుస్నాబాద్‌లో 108 ఈఎంఆర్ఐ గ్రీన్ హెల్త్ సర్వీసెస్ ఆధ్వర్యంలో స్వీయ సంరక్షణ ప్రాముఖ్యతపై అవగాహన ప్రకటన విడుదల చేశారు. వైద్యులు, ఆసుపత్రులపై పూర్తిగా ఆధారపడకుండా ప్రతి వ్యక్తి తన ఆరోగ్యాన్ని తానే కాపాడుకునే అలవాట్లను పెంపొందించుకోవాలని తెలంగాణ రాష్ట్ర 108 అంబులెన్స్ సేవల కార్యనిర్వాహణ అధికారి బి. సుధాకర్, ఉమ్మడి మెదక్ జిల్లా ప్రోగ్రాం మేనేజర్ సంపత్ సూచించారు.వారు మాట్లాడుతూ, 2026 జనవరి నుంచి జూన్ వరకు తెలంగాణలో 17,940 ఛాతీ నొప్పి అత్యవసర కేసులు నమోదయ్యాయని తెలిపారు. ముఖ్యంగా 30 నుంచి 40 ఏళ్ల వయస్సు వారిలో గుండె సంబంధిత వ్యాధులు పెరుగుతుండడం ఆందోళన కలిగించే అంశమని పేర్కొన్నారు. ఇదే కాలంలో రాష్ట్రవ్యాప్తంగా 5,025 స్ట్రోక్ అత్యవసర కేసులు నమోదయ్యాయని వెల్లడించారు.గుండె జబ్బులు, స్ట్రోక్ వంటి ప్రాణాంతక వ్యాధులను నివారించేందుకు రక్తపోటు, రక్తంలో చక్కెర, లిపిడ్ ప్రొఫైల్ వంటి ఆరోగ్య పరీక్షలను క్రమం తప్పకుండా చేయించుకోవాలని సూచించారు. అలాగే సమతుల్య ఆహారం తీసుకోవడం, ప్రతి రోజూ కనీసం 30 నిమిషాలు నడవడం, పొగాకు, మద్యపానానికి దూరంగా ఉండడం, మానసిక ప్రశాంతత కోసం ధ్యానం, యోగా వంటి అలవాట్లు పాటించాలని తెలిపారు. స్వీయ సంరక్షణలో భాగంగా పోషకాహారం, తగినంత నిద్ర, క్రమం తప్పని వ్యాయామం, డిజిటల్ డిటాక్స్, కుటుంబ సభ్యులు, స్నేహితులతో సమయం గడపడం వంటి అలవాట్లు ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయని పేర్కొన్నారు. ఒత్తిడిని తగ్గించి, శారీరక, మానసిక ఆరోగ్యాన్ని కాపాడటంలో ఇవి కీలక పాత్ర పోషిస్తాయని వివరించారు.అత్యవసర పరిస్థితుల్లో ఆలస్యం చేయకుండా వెంటనే 108 అంబులెన్స్ సేవలకు కాల్ చేయడం ప్రతి ఒక్కరి బాధ్యతతో పాటు ఉత్తమ స్వీయ సంరక్షణ చర్య కూడా అని అధికారులు తెలిపారు. ప్రజలు ఆరోగ్యంపై నిరంతరం అప్రమత్తంగా ఉండి ఆరోగ్యకర జీవనశైలిని అలవర్చుకోవాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.


జన్మదినోత్సవాలు, పదవీ విరమణ శుభాకాంక్షల
ప్రకటనల కోసం సంప్రదించండి
8074124190
వాస్తవం

# ఏఐసీసీ సభ్యురాలు నటరాజ్ మీనాక్షి జన్మదిన వేడుకలు

**ఘనంగా కేక్ కట్ చేసి,పండ్లు పంపిణీ చేసిన కాంగ్రెస్ నాయకులు**

**కేంద్ర ప్రభుత్వంపై పీసీసీ రాష్ట్ర కార్యదర్శి గిరి కొండల్ రెడ్డి ధ్వజం**



**వాస్తవం : మద్దూరు**

మద్దూరు మండల కేంద్రంలో భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ ఏఐసీసీ సభ్యురాలు,తెలంగాణ కాంగ్రెస్ ఇన్చార్జి నటరాజ్ మీనాక్షి ల జన్మదిన వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి.మద్దూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మేక మల్లేశం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకలకు పీసీసీ రాష్ట్ర కార్యదర్శి,మాజీ జెడ్పీటీసీ గిరి కొండల్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై కేక్ కట్ చేశారు.ఈ సందర్భంగా కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం లోని విద్యార్థినులకు కాంగ్రెస్ నాయకులు పండ్లను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా పీసీసీ రాష్ట్ర కార్యదర్శి గిరి కొండల్ రెడ్డి మాట్లాడుతూ.. దేశంలో నిరుద్యోగుల జీవితాలతో ఆడుకుంటున్న పేపర్ లీకేజీల వ్యవహారంపై కేంద్ర ప్రభుత్వ తీరును తీవ్రంగా దుయ్యబట్టారు.అలాగే,కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్ గాంధీ,ప్రియాంక గాంధీల అరెస్టును తీవ్రంగా ఖండిస్తూ నిరసన వ్యక్తం చేశారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రతిపక్షాల గొంతు నొక్కే ప్రయత్నం చేస్తోందని మండిపడ్డారు.ఈకార్యక్రమంలో సర్పంచులు ఇట్టబోయిన కనకచంద్రం ,సుందరగిరి సత్యనారాయణ, జిల్లా యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు చెట్కూరి కమలాకర్, మాజీ సర్పంచ్ బండి శ్రీనివాస్, మాజీ మండల అధ్యక్షులు శివయ్య గౌడ్, జిల్లా కార్యదర్శులు పద్మా రెడ్డి,పుల్లూరి రాజు పాల్గొన్నారు.అలాగే యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బియ్యం మహేష్, మండల యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ గుంటుపల్లి మల్లేష్,ఆలేటి సురేష్,గ్రామ శాఖ అధ్యక్షులు బండి బాలయ్య,వేల్పుల ప్రకాశం,ఎండి చౌకత లి,ఆలేటి విష్ణు, ముంతాజ్,తాజ్ పసి బాయ్, యూత్ కాంగ్రెస్ నాయకులు సుంకోజు శ్రీశైలం,నిరటి కిషోర్,బోయిని రాంబాబు,శేఖర్ రెడ్డి మరియు పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# రాహుల్ గాంధీ అక్రమ అరెస్టును ఖండిస్తూ చర్లలో కాంగ్రెస్ రాస్తారోకో

**ప్రజాస్వామ్యంపై దాడి ఆపాలని డిమాండ్ - విజయ్ నాయుడు**

**కేంద్రం కక్షపూరిత రాజకీయాలు చేస్తోందని ఆరోపణ**



**చర్ల : వాస్తవం**

లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ అక్రమ అరెస్టును నిరసిస్తూ చర్ల మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం భారీ రాస్తారోకో, నిరసన కార్యక్రమం నిర్వహించారు. మండల కాంగ్రెస్ అధ్యక్షులు విజయ్ నాయుడు ఆధ్వర్యంలో చర్ల మండల కేంద్రంలో జరిగిన ఈ నిరసనలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.ఈ సందర్భంగా విజయ్ నాయుడు మాట్లాడుతూ, ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద విద్యార్థుల శాంతియుత నిరసనకు మద్దతు తెలిపినందుకు రాహుల్ గాంధీని అక్రమంగా అరెస్టు చేయడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి, రాజ్యాంగ విలువలకు పూర్తిగా విరుద్ధమని తీవ్రంగా ఖండించారు. ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతున్న ప్రతిపక్ష నాయకుడిని లక్ష్యంగా చేసుకుని కేంద్ర ప్రభుత్వం కక్షపూరిత రాజకీయాలకు పాల్పడుతోందని ఆయన విమర్శించారు. ప్రజాస్వామ్యంలో ప్రతిపక్షాల గొంతు నొక్కే ప్రయత్నాలు ఏమాత్రం సమర్థనీయం కాదని, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం కాంగ్రెస్ పార్టీ పోరాటం నిరంతరం కొనసాగుతుందని స్పష్టం చేశారు.రాహుల్ గాంధీ పై నమోదు చేసిన కేసులను వెంటనే ఉపసంహరించుకోవాలని, ఆయనను బేషరతుగా విడుదల చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం నాయకులు, కార్యకర్తలు రోడ్డుపై బైఠాయించి రాస్తారోకో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు చీమలమర్రి మురళి, ఆత్మ కమిటీ చైర్మన్ ఇందుల బుచ్చిబాబు, జిల్లా కమిటీ సభ్యులు సుందర్ సురేష్, సీనియర్ నాయకులు బ్రహ్మానంద రెడ్డి,లంక రాజు,డాక్టర్ రంగారావు, మైప జోగారావు,మాజీ ఎంపీటీసీ లు మడకం పద్మ,కుంజా నాగేశ్వరరావు,తాండవ రాయుడు,గూడపాటి రంజిత్ కుమార్,మేడబత్తిన మనోహర్,నూప కృష్ణ,ఇరప వేణు,శ్రీదేవి,శిరీషతో పాటు యువజన కాంగ్రెస్,మహిళా కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# దుమ్ముగూడెంలో అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాల్లో ఎమ్మెల్యే

**నడికుడి గ్రామపంచాయతీ నూతన భవనం ప్రారంభం**

**రూ.20 లక్షలతో నిర్మాణం**

**లక్ష్మీనగరంలో 95 మంది లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ**





**చర్ల : వాస్తవం**

భద్రాచలం నియోజకవర్గ స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు గురువారం దుమ్ముగూడెం మండలంలో జరిగిన రెండు ప్రభుత్వ కార్యక్రమాల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.గ్రామపంచాయతీ భవనం ప్రారంభం తొలుత దుమ్ముగూడెం మండలం నడికుడి గ్రామపంచాయతీ నూతన భవనాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. సుమారు రూ.20 లక్షల వ్యయంతో నిర్మించిన ఈ భవనం గ్రామ ప్రజలకు మెరుగైన పరిపాలనా సేవలు అందించడంలో కీలకంగా ఉపయోగపడుతుందని ఆయన అన్నారు. గ్రామాభివృద్ధికి అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని, ప్రజలకు సేవలు వేగంగా, పారదర్శకంగా అందాలని ఆకాంక్షించారు.కల్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ అనంతరం లక్ష్మీనగరం గ్రామంలోని ఎంపీడీఓ కార్యాలయంలో నిర్వహించిన కల్యాణ లక్ష్మి – షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. మండలంలోని 95 మంది లబ్ధిదారులకు చెక్కులను ఎమ్మెల్యే చేతుల మీదుగా అందజేశారు. పేద, మధ్యతరగతి కుటుంబాల ఆడపిల్లల వివాహానికి ఆర్థిక భరోసా కల్పించడంలో ఈ పథకం ఎంతో ఉపయోగపడుతోందని, ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు.ఈ కార్యక్రమాల్లో భద్రాచలం మార్కెట్ కమిటీ చైర్మన్ తెల్లం సీతమ్మ, దుమ్ముగూడెం మండల కాంగ్రెస్ అధ్యక్షులు తెల్లం హరిబాబు,నడికుడి సర్పంచ్ జగిడి పాలమ్మ, మండల అధికారులు, జిల్లా కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, గ్రామస్థులు, లబ్ధిదారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మూసి వేసిన ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్

**ప్రజలకు అందని వైద్య సేవలు**



**వాస్తవం : చెన్నూర్ ఆర్సీ**

మూసి వేసిన ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్..ప్రజలకు అందని వైద్య సేవలు మంచిర్యాల జిల్లా కోటపల్లి మండలం దేవులవాడ గ్రామపంచాయతీలో 63వ జాతీయ రహదారి పక్కన సుమారు రూ. 20 లక్షల వ్యయంతో నిర్మించిన ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ ను చెన్నూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే,కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి ప్రారంభించారు. అయితే ప్రారంభమైనప్పటి నుంచి ఈ ఆరోగ్య కేంద్రం ఎప్పుడూ తాళం వేసి ఉండడంతో ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దేవులవాడ, బబ్బెరి, చెల్క, వెలమపల్లి, లక్ష్మీపూర్ గ్రామాల ప్రజలకు ఉపయోగపడాల్సిన ఈ ఆరోగ్య కేంద్రం సేవలు అందుబాటులో లేకపోవడంతో ప్రజలు నిరాశ చెందుతున్నారు. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి ఆరోగ్య మందిరాన్ని ప్రారంభించాలని ప్రజలు కోరుతున్నారు.

# కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలి



**వాస్తవం : చెన్నూర్ ఆర్సీ**

ఢిల్లీలో జంతర్ మంతర్ దగ్గర విద్యార్థులపై జరిగిన లాఠీ చార్జిని ఖండించండి.రేపు రాష్ట్రవ్యాప్తంగా ఇంటర్ నుండి పై తరగతుల బంద్ ను జయప్రదం చేయండి.పిడిఎస్ యు. విద్యార్థి సంఘం డిమాండ్.దేశ రాజధాని ఢిల్లీలో నీట్ పేపర్ లీకేజీతో పాటు విద్యా వ్యవస్థలో నెలకొన్న సమస్యలపై నిరసన వ్యక్తం చేస్తున్న విద్యార్థులు,యువకులపై పోలీసులు లాఠీచార్జ్ చేయడాన్ని ఖండిస్తూ,పిడిఎస్ యు.విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో మంచిర్యాల జిల్లా అంబేద్కర్ చౌరస్తా వద్ద నిరసన చేయడం జరిగింది.

# కొమురవెల్లిలో కాంగ్రెస్ ఆందోళన

**కేంద్ర విద్యాశాఖ మంత్రి రాజీనామాకు డిమాండ్**



**వాస్తవం : కొమురవెల్లి**

జనగామ నియోజకవర్గ ఇన్‌చార్జ్ కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ఆదేశాల మేరకు,మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మహాదేవుని శ్రీనివాస్ ఆధ్వర్యంలో కొమురవెల్లిలో కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన కార్యక్రమం చేపట్టారు.పార్లమెంట్ సమీపంలో శాంతియుతంగా నిరసన తెలుపుతున్న కాంగ్రెస్ నాయకులు, విద్యార్థులపై జరిగిన పోలీసు లాఠీచార్జ్‌ను తీవ్రంగా ఖండించారు.?దేశంలో విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేస్తున్నారని,ఈ ఘటనకు నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమాడుతున్న కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై కాంగ్రెస్ పార్టీ నిరంతరం పోరాడుతుందని స్పష్టం చేశారు .ఈ కార్యక్రమంలో జిల్లా,మండల కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు మరియు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

## ఎస్ఐఆర్‌లో పాల్గొనండి

# పటాన్ చెరు అభివృద్ధిలో భాగస్వాములు కండి



**ప్రజాస్వామ్యంలో ప్రతి ఓటు అమూల్యమైనది**

**పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**

**ఎస్ఐఆర్ అవగాహన కోసం 30 ప్రచార రథాలను ప్రారంభించిన ఎమ్మెల్యే జీఎంఆర్**

**వాస్తవం : పటాన్ చెరు**

ప్రజాస్వామ్య వ్యవస్థకు ప్రతి ఓటు ప్రాణాధారమని,ఓటు హక్కును పరిరక్షించుకోవడం ప్రతి పౌరుడి బాధ్యత అని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి పేర్కొన్నారు. శరవేగంగా అభివృద్ధి చెందుతున్న పటాన్చెరు నియోజకవర్గంలో అభివృద్ధి నిరంతరం కొనసాగాలంటే అర్హులైన ప్రతి ఓటరు ఎస్ఐఆర్ ప్రక్రియలో తప్పని సరిగా పాల్గొని, ఆగస్టు 3వ తేదీ లోపు తమ దరఖాస్తులను పూర్తి వివరాలతో సమర్పించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. గురువారం పటాన్ చెరు డివిజన్‌లోని జీఎంఆర్ కన్వెన్షన్ సెంటర్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ఎస్ఐఆర్‌పై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించేందుకు ప్రత్యేకంగా ఏర్పాటు చేసి న 30 ప్రచార రథాలను ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం నిర్వహించిన విలే కరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ప్రజల భాగస్వా మ్యం తోనే ఒక ప్రాంతం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తుంద ని, ఆ భాగస్వామ్యానికి తొలి మెట్టు ఓటు హక్కేనని స్పష్టం చేశారు.పటాన్ చెరులో శాశ్వతంగా నివసిస్తున్న ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును కాపాడుకునేందుకు ఎస్ఐఆర్ ప్రక్రియను నిర్లక్ష్యం చేయకుండా సకాలంలో పూర్తి చేయాలని ఎమ్మెల్యే పిలుపు



నిచ్చారు.ఈ ప్రక్రియలో పాల్గొనని వారు తమ విలువైన ఓటు హక్కును కోల్పోయే అవకాశం ఉందని హెచ్చరించారు. ప్రజాస్వామ్య బలోపేతానికి, పటాన్ చెరు అభివృద్ధి ప్రస్థానంలో భాగస్వాములు కావాలంటే ప్రతి ఓటరు బాధ్యతగా ఎస్ఐఆర్‌లో పాల్గొనాలని కోరారు. నియోజకవర్గ పరిధిలోని తొమ్మిది డివిజన్లు,మూడు మున్సిపాలిటీలు,రెండు మండలాల్లోని ప్రతి వార్డు వరకు ఈ ప్రచార రథాలు చేరుకుని ప్రజలకు ఎస్ఐఆర్‌పై అవగాహన కల్పిస్తాయని తెలిపారు.అలాగే ప్రార్థనా స్థలాలు, క్రీడా ప్రాంగణాలు, విద్యా సంస్థలు, పార్కులు, మార్కెట్లు, పారిశ్రామిక ప్రాంతాలు తదితర ప్రజా ప్రదేశాల్లో వివిధ ప్రచార మాధ్యమాల ద్వారా ఎస్ఐఆర్ ప్రాముఖ్య తను విస్తృతంగా తెలియజేస్తున్నట్లు వెల్లడించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ కో-ఆర్డినేటర్ ఆదర్శ్ రెడ్డి, ప్రజాప్రతినిధులు,మాజీ ప్రజాప్రతినిధులు,పార్టీ సీనియర్ నాయకులు,కార్యకర్తలు, పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రత్యామ్నాయ పంటల సాగును

# పరిశీలించిన వ్యవసాయ అధికారులు

**ఎల్‌నినో ప్రభావంతో వరికి బదులుగా పప్పుదినుసులు**

**కూరగాయల సాగుపై రైతులకు సూచనలు**

**వాస్తవం : కాటారం**

రానున్న సీజన్‌లో ఎల్‌నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు ఏర్పడే అవకాశాన్ని దృష్టిలో ఉంచుకుని వరికి బదులుగా పప్పుదినుసులు, కూరగాయల సాగు చేపట్టిన కాటారం గ్రామ రైతుల పొలాలను వ్యవసాయ శాఖ అధికారులు గురువారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. తక్కువ నీటితో అధిక దిగుబడులు, మెరుగైన ఆదాయం పొందేందుకు ప్రత్యామ్నాయ పంటల సాగు ప్రయోజనాలను రైతులకు వివరించారు. మారుతున్న వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా పంటలను ఎంపిక చేసుకుని వ్యవసాయ శాఖ సూచనలను పాటించాలని సూచించారు.ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ అధికారి బాపురావు మాట్లాడుతూ, వర్షాభావ పరిస్థితుల్లో వరికి బదులుగా పప్పుదినుసులు, కూరగాయలు వంటి ప్రత్యామ్నాయ పంటల సాగు రైతులకు ప్రయోజనకరమని తెలిపారు. మహదేవపూర్ ఏడీఏ శ్రీపాల్, మండల వ్యవసాయ అధికారి పూ



ర్ణిమ రైతులకు పంటల నిర్వహణ, నీటి వినియోగంపై పలు సూచనలు చేశారు.కార్యక్రమంలో కాటారం సర్పంచ్ పంతకాని సడవలి, జిల్లా వ్యవసాయ అధికారి బాపురావు, మహదేవపూర్ ఏడీఏ శ్రీపాల్, మండల వ్యవసాయ అధికారి పూర్ణిమ, ఏఈఓలు పి. శ్రీకన్య, జె. రాజన్న, రైతులు పాల్గొన్నారు.

## రాజ్ ఠాకూర్ వ్యాఖ్యలు బాధ్యతారాహిత్యం

**బీజేపీ సీనియర్ నాయకురాలు సోమారపు లావణ్య**

**వాస్తవం : గోదావరిఖని**



రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ కేంద్ర ప్రభుత్వంపై చేసిన వ్యాఖ్యలను బీజేపీ సీనియర్ నాయకురాలు సోమారపు లావణ్య తీవ్రంగా ఖండించారు విద్యార్థులను కృత్రిమంగా ఉద్యమాల పేరుతో రెచ్చగొట్టి బీజేపీ నాయకత్వాన్ని విమర్శించడం కాంగ్రెస్ పార్టీ రాజకీయ దివాళాకోరుతనానికి నిదర్శనమని ఆమె అన్నారు నీట్ అంశాన్ని రాజకీయ లబ్ధి కోసం ఉపయోగించుకోవడం సరైన విధానం కాదని ప్రజా ప్రతినిధిగా ఎమ్మెల్యే చేసిన వ్యా ఖ్యలు బాధ్యతాయుతంగా లేవని సూచించారు ప్రజలు కాం గ్రెస్ పార్టీ తీరును గమనిస్తున్నారని భవిష్యత్తులో ఆ పార్టీని నామరూపాలు లేకుండా తిప్పికొడతారని ఆమె వ్యాఖ్యానిం చారుప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతోందని ప్రపంచ వేదికపై భారతదేశం గర్వించదగ్గ సాధ్నాన్ని సంపాదించుకుందని లా వణ్య పేర్కొన్నారు బీజేపీ ప్రభుత్వం ప్రధాని మోదీపై నిరా ధార ఆరోపణలు చేస్తే సహించబోమని కాంగ్రెస్ నాయకులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని హెచ్చరించారు.

## ఐఐఐటీకి ఎంపికైన విద్యార్థికి ట్యాబ్ అందజేత



**వాస్తవం : ఎల్లారెడ్డిపేట**

కేటీఆర్ జన్మదిన ముందస్తు వేడుకల్లో భాగంగా ఎల్లారెడ్డిపేట మండలం బండలింగంపల్లి గ్రామానికి చెందిన శ్రీరామోజి అఖిల్‌కు రూ.20 వేల విలువైన ట్యాబ్‌ను అందజేశారు.బండలింగంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గత ఏడాది పదో తరగతి చదివిన అఖిల్ బాసర ఐఐఐటీలో సీటు సాధించాడు.ఈ సందర్భంగా ఐఐఐటీలో సీటు సాధించిన అఖిల్‌ను గ్రామ సర్పంచ్ బాలరాజు నర్సగౌడ్ అభినందించి ట్యాబ్‌ను అందజేశారు.అఖిల్ తండ్రి శ్రీరామోజి లక్ష్మణ్ కులవృత్తి చేసుకుంటూ జీవనం సాగిస్తుండగా, తల్లి లక్ష్మి బీడీ కార్మికురాలిగా పనిచేస్తూ కుమారుడిని చదివిస్తున్నారు. కష్టపడి అఖిల్‌ను చదివించి ఉన్నత విద్యకు ప్రోత్సహించిన తల్లిదండ్రులను సర్పంచ్ అభినందించారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ బొడ్డు రాజు, దయాకర్ రెడ్డి, మార్పు బాలచందర్ రెడ్డి, కోడుముంజ రాజు, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మాధవి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కాటారంలో బీజేపీ నిరసన..

**పలువురు నాయకుల అరెస్టు**



**వాస్తవం : కాటారం**

కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీకి వ్యతిరేకంగా దిష్టిబొమ్మ దహనం నిర్వహించేందుకు కాటారం బీజేపీ మండల శాఖ ఆధ్వర్యంలో గురువారం నాయకులు బయలుదేరారు. అయితే దిష్టిబొమ్మ దహనం చేయకుండా కాటారం పోలీసులు వారిని అరెస్టు చేసినట్లు బీజేపీ నాయకులు తెలిపారు.ఈ సందర్భంగా బీజేపీ మండల అధ్యక్షుడు పాగె రంజిత్ కుమార్ మాట్లాడుతూ, ప్రజాస్వామ్యంలో శాంతియుతంగా నిరసన తెలిపే హక్కు అందరికీ ఉందని, తమను అరెస్టు చేయడం సరైంది కాదని పేర్కొన్నారు. రాహుల్ గాంధీ ప్రధాన మంత్రికి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.అరెస్టు అయిన వారిలో బీజేపీ జిల్లా నాయకుడు బొమ్మన భాస్కర్ రెడ్డి, దుర్గం తిరుపతి, మహాముత్తారం మండల అధ్యక్షుడు మేడిపల్లి పూర్ణచందర్ ఉన్నట్లు బీజేపీ నాయకులు తెలిపారు.

# వ్యాపారుల సంఘం అధ్యక్షులుగా పిన్నింటి హన్మాండ్లు



**వాస్తవం : వేములవాడ**

వేములవాడ పట్టణంలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి వ్యాపారుల సంఘం అధ్యక్షులుగా పిన్నింటి హన్మాండ్లు మరోసారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. వ్యాపారుల సంఘం సర్వసభ్య సమావేశం ఏర్పాటు నిర్వహించగా వ్యాపారుల కార్యవర్గం ఎన్నికలు నిర్వహించారు. 2026 నుండి 2028 వరకు రెండు సంవత్సరాలుగాశ్రీ రాజరాజేశ్వర వ్యాపారుల సంఘం నూతన కార్యవర్గం ఎన్నికలు నిర్వహించారు. 2014 నుండి ఇప్పుడు 2026 వరకు ఎలక్షన్ ద్వారా ఏకగ్రీవంగా అధ్యక్షునిగా కొనసాగుతున్న పిన్నింటి హన్మాండ్లు మరోసారి ఎన్నికయ్యారు. వ్యాపారుల సంఘానికి సేవలు అందించారు. ప్రధాన కార్యదర్శిగా ఎడ్ల నాగరాజు,కోశాధికారిగా దయ్యాల శ్రీనివాస్, కార్యవర్గాన్ని ఎంపిక చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శ్రీ రాజరాజేశ్వరి వ్యాపార సంఘం గౌరవ అధ్యక్షులు ప్రతాప రామకృష్ణ, ఉద్యమ కళాకారుల రాష్ట్ర కన్వీనర్ కళా తపస్వి యెల్ల పోశెట్టి, కాసారపు లక్ష్మణ్, చేని ఎల్లపతి, బెంద్రశీ తిరుపతిరెడ్డి, వంగల శ్రీధర్, బొడ్ల రమేష్, మంత్రి రమేష్, గంప రాజు, గంప పవన్, కూర దేవయ్య, గంప చంద్రశేఖర్, నక్క వేణు, దొంతుల సంతోష్, పెండ్యాల లక్ష్మణ్,చాడ రాజేష్, ముద్రకోల లింబాద్రి,శ్రీనివాస్,వ్యాస్ గణేష్,దొంతుల నవీన్,కమలాకర్,మాధవ్,వ్యాపారుల సంఘ సభ్యులుపాల్గొన్నారు.

# నీట్ పేపర్ లీక్‌పై కాటారంలో కాంగ్రెస్ నిరసన

**కేంద్ర విద్యాశాఖ మంత్రి రాజీనామా చేయాలని డిమాండ్**



**వాస్తవం : కాటారం**

నీట్ పేపర్ లీక్ ఘటనతో పాటు కేంద్ర ప్రభుత్వ విధానాలను నిరసిస్తూ కాటారం చౌరస్తాలోని డా.బి.ఆర్.అంబేద్కర్ విగ్రహం వద్ద గురువారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. మండల కాంగ్రెస్ అధ్యక్షుడు వేమునూరి ప్రభాకర్ రెడ్డి నాయకత్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ నైతిక బాధ్యత వహించి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వేమునూరి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ, నీట్ పేపర్ లీక్‌తో విద్యార్థుల భవిష్యత్తు దెబ్బతిన్నప్పటికీ కేంద్ర ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవడం లేదని విమర్శించారు. విద్యార్థులకు మద్దతుగా నిరసన తెలిపిన కాంగ్రెస్ నాయకులపై జరిగిన పోలీసుల చర్యలను ఖండిస్తూ,విద్యార్థులు,యువతకు న్యాయం జరిగే వరకు కాంగ్రెస్ పార్టీ పోరాటం కొనసాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ తిరుమల,మాజీ ఎంపీపీ పంతకాని సమ్మయ్య,మంథని నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు చీమల సందీప్, బయ్యారం సర్పంచ్ లింగయ్య, కాంగ్రెస్ నాయకులు కుంభం రమేష్ రెడ్డి, కోసరి భాస్కర్,జాగిరి రాజబాబు గౌడ్,మేడిపల్లి కిరణ్, సోదారి దేవయ్య, మహిళా నాయకులు సుగుణ,కుంభం స్వప్న,మహేశ్వరి,పలువురు సర్పంచులు,పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# విద్యతో పాటు సంస్కారం ఉండాలి

**వనవాసీ కోశాదికారి నరసింహారెడ్డి**

**చర్ల కొమరం భీం విద్యార్థి నిలయానికి**

**ఎన్ ఆర్ ఐ దంపతుల సహాయం**

**చర్ల : వాస్తవం**



విద్యతో పాటు సంస్కారం, క్రమశిక్షణ ఉంటేనే విద్యార్థులు ఉన్నతంగా ఎదుగుతారని వనవాసీ కల్యాణ పరిషత్ ప్రాంత కోశాదికారి నరసింహారెడ్డి అన్నారు. చర్లలోని కొమరం భీం విద్యార్థి నిలయంలో గురువారం జరిగిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. చర్ల అటవీశాఖ సెక్షన్ అధికారి ఇందుర్తి రాజేష్ సోదరుడు, అమెరికాలో సాఫ్ట్ వేర్ ఉద్యోగులు ఇందుర్తి రాహుల్ - సుధారాణి దంపతుల కుమారుడు శ్రేయాన్ బారసాల సందర్భంగా వారు నిలయానికి రూ. 15 వేల విలువైన క్వింటా బియ్యం,స్కూల్ బ్యాగులు, వాటర్ బాటిళ్లు, భోజన ప్లేట్లు అందజేసి విద్యార్థులకు ఒక పూట భోజనం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా నరసింహారెడ్డి మాట్లాడుతూ, వనవాసీ సంస్థ ప్రభుత్వ నిధులు తీసుకోకుండా కేవలం దాతల సహకారంతోనే దేశవ్యాప్తంగా గిరిజన విద్యార్థుల కోసం నిలయాలు నిర్వహిస్తోందని తెలిపారు. విద్య, వైద్య రంగాల్లో సంస్థ చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. రాహుల్ -సుధారాణి దంపతులు గత ఏడాదిలో గ్రైండర్, బెడ్స్ వంటివి కూడా అందించడం సంతోషకరమన్నారు. ఫారెస్ట్ సెక్షన్ అధికారి ఇందుర్తి రాజేష్ మాట్లాడుతూ, ఇక్కడి విద్యార్థుల క్రమశిక్షణ, సంస్కృత శ్లోకాల పఠనం అద్భుతంగా ఉందని, ఇతరులు వీరిని చూసి నేర్చుకోవాలని అన్నారు. పేద విద్యార్థులను ప్రోత్సహించేందుకే తాము ఇలాంటి కార్యక్రమాలు చేస్తున్నామని తెలిపారు. వనవాసీ ప్రాంత సంఘటన మంత్రి వేముక ఆంజనేయులు, జిల్లా కార్యదర్శి కోరం సూర్యనారాయణ, నిలయ కార్యదర్శి జవ్వాది మురళీకృష్ణ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో నిలయ అధ్యక్షుడు తాటి పాపారావు, ప్రముఖులు ఆకుల సాంబయ్య, వరలక్ష్మి, డాక్టర్ స్ఫూర్తి, ఫారెస్ట్ బీట్ అధికారి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## లోటు వర్షపాతంపై అవగాహన



**వాస్తవం : కోనరావుపేట**

ప్రస్తుతం ఎల్‌నినో తో వర్షా ప్రభావితో కోనరావుపేట మండలంలో ఇప్పటివరకు 41శాతం లోటు వర్షపాతం నమోదైంది. దీని వల్ల భూగర్భ జలాలు తగ్గుముఖం పట్టాయని, బోర్లలో నీటి మట్టాలు తగ్గుతున్నాయని,అలాగే చెరువులు పూర్తిస్థాయిలో నిండే పరిస్థితి కనిపించడం లేదని,చివరి దశలో వర్షాలు వచ్చినా కూడా చెరువులు పూర్తిగా నిండే అవకాశం తక్కువగా ఉంది కావున ఈ పరిస్థితుల్లో రైతులు తీసుకునే జాగ్రత్తల గురించి మండలంలోని పల్లి మక్త గ్రామంలో వివశాఖ ఆధ్వర్యంలో గురువారం రైతులకు అవగాహన కార్యక్రమశీ నిర్వహించారు . ఈ కార్యక్రమాల్లో పల్లిమక్త గ్రామ పంచాయతీ సర్పంచ్ జిన్నా అనూష -అనిల్ కుమార్, ఉప సర్పంచ్ వాసంపెల్లి శ్రీనివాస్, గ్రామ కార్యదర్శి నరేష్, ఇరిగేషన్ వర్క్ ఇన్స్ స్పెక్టర్ బాలమల్లు, వ్యవసాయ విస్తరణ అధికారి శ్రీదేవి, రైతులు పాల్గొన్నారు. నేటి సంరక్షణ, పంటలు సాగే వివరాలను క్షుణ్ణంగా వివరించారు.

## సైకిల్ దినోత్సవంలో విద్యార్థులకు పోటీలు

**ఆరోగ్యానికి సైకిల్ తొక్కడం ఎంతో మేలు**

**మేరా యువభారత్ ప్రతినిధి పేరుక గంగరాజు**



**వాస్తవం : చందుర్తి**

శారీరక దృఢత్వానికి, మానసిక ఉల్లాసానికి సైక్లింగ్ ఎంతో దోహదపడుతుందని మేరా యువ భారత్ ప్రతినిధి పేరుక గంగరాజు పేర్కొన్నారు. ప్రపంచ సైకిల్ దినోత్సవంను పురస్కరించుకుని చందుర్తి మండలంలోని నర్సింగాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం విద్యార్థులకు 100 మీటర్ల సైకిల్ పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా పేరుక గంగరాజు మాట్లాడుతూ..నేటి ఆధునిక కాలంలో ప్రతి ఒక్కరు తమ ఆరోగ్య పరిరక్షణకు రోజూ కొంత సమయాన్ని సైకిల్ తొక్కినందుకు కేటాయించాలని సూచించారు. అనంతరం పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాలసంతుల జితేందర్,పిటి ఉపాధ్యాయులు,మేరా యువ భారత్ ప్రతినిధులు గంగిపెల్లి స్వామికుమార్,గణేష్, విద్యార్థులు పాల్గొన్నారు.

**దేశ స్వాతంత్ర్య యోధుడు**

## చంద్రశేఖర్ ఆజాద్ జయంతి



**వాస్తవం : వేములవాడ**

భారత స్వాతంత్ర్య ఉద్యమంలో దేశమాత విముక్తి కోసం సాయుధ పోరాటం చేసి అమరుడైన వీరుడు చంద్రశేఖర్ ఆజాద్ 120 వ జయంతి వేడుకలను వేములవాడ పట్టణంలోని న్యూ అర్బన్ కాలనీ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో గురువారం జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆజాద్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. చంద్రశేఖర్ ఆజాద్ జయంతి సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు వికుర్తి లక్ష్మీనారాయణ ఆజాద్ జీవన చరిత్ర పోరాట పటిమ ను వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు దుర్శేటి లక్ష్మీనారాయణ, దాసరి సుజాత, అంగన్ వాడీ ఉపాధ్యాయురాలు లిక్కిడి మంజుల, పులి శారద, విద్యార్థులు పాల్గొన్నారు.

జర్నలిస్టు సంక్షేమ సంఘం
Red 914/2015
జర్నలిస్టు సంక్షేమమే పరమావధిగా
జర్నలిస్టు హక్కుల కోసం....
వాళ్ల ప్రగతి కోసం... పత్రికా స్వేచ్ఛ కోసం...
సభ్యత్వ నమోదు కోసం సంప్రదించండి సెల్ నెం।। 9618616110

### శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం

# లడ్డు సత్రంలో ప్రత్యేక పరిశుభ్రత చర్యలు

**వాస్తవం : వేములవాడ**

వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం లడ్డు సత్రంలో వర్షాకాలం నేపథ్యంలో ప్రత్యేక పరిశుభ్రత కార్యక్రమాన్ని నిర్వహించారు. వర్షాకాలంలో ఆహార పదార్థాల తయారీలో అత్యున్నత ప్రమాణాల పరిశుభ్రతను పాటించేందుకు లడ్డు సత్రం పరిసరాలను పూర్తిస్థాయిలో పరిశుభ్రం చేశారు. లడ్డు కౌంటర్, పులిహోర తయారీ ప్రాంతం, లడ్డు తయారీ మరియు కలపడానికి ఉపయోగించే పాత్రలు, ఇతర ఆహార పదార్థాల తయారీ విభాగాలను వేడి నీటితో శుభ్రపరిచి, శానిటైజింగ్ ద్రావణాలను ఉపయోగించి పరిశుభ్రం చేశారు. అలాగే, ఆహార పదార్థాల తయారీకి వినియోగించే హాల్స్, నిల్వ గదులు, పని ప్రదేశాలు, ఇతర విభాగాల్లో ప్రత్యేకంగా పరిశుభ్రత చర్యలు చేపట్టారు. సిబ్బంది పని చేసే ప్రాంతాలను సైతం పూర్తిస్థాయిలో పరిశుభ్రపరచి, పరిశుభ్రమైన వాతావరణాన్ని కల్పించారు. శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం కార్యనిర్వహణాధికారి ఎల్ రమాదేవి ఆదేశాల మేరకు లడ్డు



సత్రం పర్యవేక్షకులు పచ్చునూరి రాజేందర్ ఇన్‌చార్జి బడుసు మహేష్ యాదవ్ ఆధ్వర్యంలో ఈ ప్రత్యేక పరిశుభ్రత కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లడ్డు సత్రం సిబ్బంది, శానిటేషన్ సిబ్బంది పాల్గొని పరిశుభ్రత చర్యలను సమర్థవంతంగా చేపట్టారు. భక్తులకు నాణ్యమైన, పరిశుభ్రమైన ప్రసాదాలను అందించాలనే లక్ష్యంతో దేవస్థానం తరచూ ఇటువంటి ప్రత్యేక పరిశుభ్రత కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు అధికారులు తెలిపారు.

# ఓటరు జాబితా సర్ ప్రక్రియను వేగవంతం చేయాలి

**మండల కో ఆర్డినేటర్ మీసాల ఉపేందర్**

**పాలకవీడు : వాస్తవం**



ప్రత్యేక ఓటరు జాబితా సవరణ ప్రక్రియను పాలక వీడు మండలంలోని అన్ని గ్రామాలలో వేగవంతంగా పూర్తి చేసి, భారత ఎన్నికల సంఘం నిర్దేశించిన కాలంలోగా పూర్తి చేయాలని కాంగ్రెస్ పార్టీ మండల కో ఆర్డినేటర్ మీసాల ఉపేందర్ కోరారు. మండలంలోని బూత్ లలో జరుగుతున్న సర్ ప్రక్రియను పరిశీలించి పెండింగ్ ఓటర్ జాబితాలు అందించి వారు మాట్లాడారు. అర్హులైన ప్రతి పౌరుడి పేరు ఓటరు జాబితాలో నమోదు అయ్యేలా చర్యలు తీసుకోవడంతో పాటు, అనర్హుల పేర్ల తొలగింపు, ఓటరు వివరాల సవరణ వంటి ప్రక్రియలను పారదర్శకంగా, నిబంధనల ప్రకారం నిర్వహించాలని సూచించారు. బూత్ స్థాయి ఎజెంట్ లు అధికారులు ఇంటింటికీ వెళ్లి సమగ్ర సమాచారాన్ని సేకరించాలని, ప్రజలకు అవసరమైన అవగాహన కల్పిస్తూ దరఖాస్తులను స్వీకరించి త్వరితగతిన ఆన్లైన్ పూర్తి చేయాలని తెలిపారు. అందిన ఫారాలు, దరఖాస్తులను ఎలాంటి జాప్యం లేకుండా పరిశీలించి నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని తెలిపారు. ఓటరు జాబితా సవరణ ప్రక్రియలో ఎటువంటి నిర్లక్ష్యానికి తావు లేకుండా ప్రతి దరఖాస్తును నిష్పక్షపాతంగా పరిశీలించి, భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. బూత్‌ల వారీగా పురోగతిని ప్రతిరోజూ సమీక్షిస్తూ, పెండింగ్ దరఖాస్తులను వేగంగా పరిష్కరించేలా చర్యలు చేపడుతున్నామని తెలిపారు. భారత ఎన్నికల సంఘం ఆదేశాల ప్రకారం ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆదేశానుసారం బి ఎల్ ఎ లు, నాయకులు, అధికారుల సమిష్టి కృషితో ఎన్యుమ రేషన్ ఫారాల డిజిటలైజేషన్ ప్రక్రియను 90 శాతం పూర్తి చేశామని, నిర్ణీత వ్యవధిలోనే అధికారుల సమన్వయంతో వేగవంతం చేస్తామని తెలిపారు. గడువులోగా డిజిటలైజేషన్ ప్రక్రియ పూర్తిచేసే విధంగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. బూత్ స్థాయి అధికారులు, బూత్ స్థాయి ఏజెంట్ల సమన్వయంతో ప్రక్రియను వేగవంతం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లు నీమ నాయక్, భూపాల్ రెడ్డి, చరణ్ సింగ్, సూపర్వైజర్ పెరు మాళ్ల రమేష్, బిఎల్ఏ లు చంద్ర శేఖర్రెడ్డి, ,చంద్రయ్య, వజీద్, నాగేష్, సైదిరెడ్డి, హనుమంతు, సతీష్, దావీదు, వస్య రాజు, రాంబాబు, విక్రమ్, నాగేందర్, సైదులు తదితరులు పాల్గొన్నారు.

## కేకే స్వర సూపర్ స్పెషాలిటీలో

# అరుదైన ప్రాణాపాయ శస్త్రచికిత్స విజయవంతం

**క్లిష్టమైన ట్రామాటిక్ డయాఫ్రాగ్మాటిక్ హెర్నియా కేసులో**

**వైద్యుల ప్రాణరక్షణ.. ఆధునిక వైద్యంతో రోగికి పునర్జన్మ**

**మేడిపల్లి : వాస్తవం :** అత్యంత క్లిష్టమైన, ప్రాణాపాయ స్థితిలో ఆసుపత్రికి చేరిన ఓ రోగికి కేకే స్వర సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ వైద్య బృందం అత్యవసర శస్త్రచికిత్స నిర్వహించి ప్రాణాలను కాపాడింది. అరుదైన "ట్రామాటిక్ డయాఫ్రాగ్మాటిక్ హెర్నియా విత్ గ్యాస్ట్రిక్ పెర్ఫొరేషన్" కేసును విజయవంతంగా చికిత్స చేసి మరోసారి తమ వైద్య నైపుణ్యాన్ని చాటుకుంది. రోగి పరిస్థితిని వెంటనే గుర్తించిన వైద్యులు అత్యవసరంగా ఎక్స్‌ప్లోరేటరీ లాపరోటమీతో పాటు థొరాకోటమీ నిర్వహించారు. అనంతరం ఓమెంటల్ ప్యాచ్ రిపేర్ మరియు డయాఫ్రాగ్మాటిక్ హెర్నియా రిపేర్ శస్త్రచికిత్సలను అత్యంత విజయవంతంగా పూర్తి చేశారు. ప్రస్తుతం రోగి వైద్యుల పర్యవేక్షణలో కోలుకుంటున్నట్లు ఆసుపత్రి వర్గాలు వెల్లడించాయి. ఈ క్లిష్టమైన శస్త్రచికిత్సను డా. ఎల్. సాయి భార్గవ్ (లాపరోస్కోపిక్ సర్జన్), డా. అరుణ్ కనాలా (థొరాసిక్ సర్జన్), డా. జి. క్రాంతి కిరణ్ (క్రిటికల్ కేర్ & అనస్థీషియా నిపుణులు), డా. కృష్ణస్వామి (పల్మనాలజిస్ట్)



సమన్వయంతో విజయ వంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేకే స్వర సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ మెడికల్ డైరెక్టర్ డా. శ్రీకాంత్ మోటే మాట్లాడుతూ, సమయానికి సరైన నిర్ధారణ, వైద్య బృందం సమిష్టి కృషి, ఆధునిక వైద్య సాంకేతికతతో ఈ అరుదైన శస్త్రచికిత్సను విజయవంతంగా పూర్తి చేయగలిగామని తెలిపారు. అత్యవసర వైద్య సేవల నుంచి సూపర్ స్పెషాలిటీ చికిత్సల వరకు అత్యున్నత ప్రమాణాలతో సేవలు అందించడం తమ ఆసుపత్రి ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు.

### వాహనాల పాత సామగ్రికి బహిరంగ వేలం

**వాస్తవం :గోదావరిఖని**



రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని పోలీస్ వాహనాలకు సంబంధించిన పాత స్పేర్ పార్ట్స్, టైర్లు బ్యాటరీలు ఉపయోగించిన ఇంజిన్ ఆయిల్‌ను ఈ నెల 27వ తేదీన కమిషనరేట్ హెడ్క్వార్టర్స్‌లో బహిరంగ వేలం నిర్వహించనున్నట్లు రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఒక ప్రకటనలో తెలిపారు పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాలకు చెందిన ఆసక్తి గల వ్యక్తులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. మరిన్ని వివరాల కోసం ఎంటీవో మల్లేశంను 8712656616 నంబర్‌లో సంప్రదించాలని సూచించారు.

## చెరువుల ఆక్రమణలను పరిశీలించిన హైడ్రా అధికారులు



**వాస్తవం : రాజేంద్రనగర్**

బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు శీలం తిరుపతిరెడ్డి ఫిర్యాదు నేపథ్యంలో రాజేంద్రనగర్ గహన్ పహాడ్ పరిధిలోని చెరువుల ఆక్రమణలను హైడ్రా అధికారులు పరిశీలించారు. గురువారం ప్రెస్టేజ్ పెద్ద చెరువు, మామిడి కుంట చెరువు, అప్పచెరువు, బ్రాహ్మణ చెరువులను అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. చెరువుల ప్రస్తుత పరిస్థితి, ఆక్రమణలు ఇతర అంశాలను వారు పరిశీలించారు. పూర్తి నివేదికను సిద్ధం చేసి కమిషనర్ రంగనాథ్ దృష్టికి తీసుకెళ్తామని హైడ్రా ఏసిపి శ్రీకాంత్ రెడ్డి, డిఈ అన్నాజీ రావు, ఇన్స్పెక్టర్ సైదులు తెలిపారు.

## ఘనంగా ఎంపీ చామల

# జన్మదిన వేడుకలు



**వాస్తవం : అడ్డగూడూరు**

భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి జన్మదిన వేడుకలను గురువారం మండలంలో కాంగ్రెస్ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. కేకులు కోసి, స్వీట్లు పంచిపెట్టారు. మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద అడ్డగూడూరు మండల పార్టీ అధ్యక్షులు లింగాల నర్సిరెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి, మిఠాయిలు పంచి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పలువురు కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను పార్లమెంట్ లో గళం విప్పి పార్టీ అభివృద్ధికి కృషి చేస్తున్నారని, భువనగిరి పార్లమెంటు, తుంగతుర్తి నియోజకవర్గం సమస్యలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి తెలిపి ఈ ప్రాంత అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షులు జోజి, టీపీసీసీ నాయకులు చెడె మహేందర్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు పాశం సత్యనారాయణ, రవీందర్ రావు, బొమ్మగాని లక్ష్మయ్య, సుధాకర్ రెడ్డి, సర్పంచ్‌లు సోమనారాయణ, రమేష్, అంబేద్కర్, శ్రీకాంత్, లింగస్వామి, పట్టణ అధ్యక్షులు సోమిరెడ్డి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సందీప్ రెడ్డి, నాయకులు మేకల ఆనంద్, నాగరాజు, చుక్క దేవయ్య, బోడ యాదగిరి, నరేష్, శ్రీనివాస్, వెంకన్న, కడారి నాగరాజు, సోమన్న, లక్ష్మణ చారి, యూత్ నాయకులు రాజశేఖర్ రెడ్డి, అఖిల్, సాయి, వరుణ్, మహేష్, కాంగ్రెస్ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎల్‌నినో ప్రభావాలను ఎదుర్కొందాం

**200 ఎకరాల్లో ఆయిల్ ఫామ్ పంట వేయిస్తే**
**రూ. 5 లక్షలు అందిస్తా : మంత్రి పొన్నం ప్రభాకర్**

**విపత్తును ఎదుర్కొనేందుకు 3 జిల్లాలు**
**7 మండలాల అధికారులతో సమీక్షా సమావేశం**

**వాస్తవం : హుస్నాబాద్**

ఎల్ నీ నోను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు, ప్రజలను అప్రమత్తం చేయడానికి రాష్ట్ర రవాణా,బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రత్యామ్నాయ ఏర్పాట్లపై సిద్ధిపేట జిల్లా కలెక్టర్ కె. హైమావతి, హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ భాజ్ పాయి, కరీంనగర్ జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా, సంబంధిత శాఖల జిల్లా స్థాయి, డివిజన్ స్థాయి,7 మండలాల అధికారులతో మండలంలోని కిషన్ నగర్ లో గల ఇంటిగ్రేటెడ్ ఆఫీస్ కాంప్లెక్స్ లో గురువారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఎల్ నీ నో నేపథ్యంలో ప్రజలకు ఇబ్బందులు లేకుండా జిల్లాల్లో అన్ని విభాగాల అధికారులు సమన్వయం చేసుకుని చర్యలు చేపట్టాలని అధికారులకు దిశా నిర్దేశం చేశారు. వచ్చే జూన్ వరకు వర్షాలు కురిసే అవకాశం లేదని శాస్త్రవేత్తలు చెబుతున్న కారణంగా సమస్య రాకముందే ప్రతి డిపార్ట్మెంట్ వారు ప్లాన్ ఆఫ్ యాక్షన్ చేసుకుని కోఆర్డినేట్ చేసుకోవాలన్నారు. మూడు జిల్లాలకు సంబంధించిన కలెక్టర్లు ఎల్ నీ నో పరిస్థితిని సమర్థవంతంగా పర్యవేక్షించి ఈ ప్రభావం నుండి తట్టుకునేందుకు రైతులు ఆరుతడి పంటలు పండించేలా అవగాహన కల్పించాలన్నారు. వ్యవసాయ శాఖ ఎల్ నీ నో ప్రభావాలను దృష్టిలో ఉంచుకొని పండించాల్సిన పంటల గురించి కరపత్రాలను రూపొందించి రైతులకు వివరించాలన్నారు. సిద్దిపేట జిల్లా నర్మిటలో ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ ఉంది కాబట్టి రైతుల తో తక్కువ నీటితో ఆయిల్ ఫామ్ పంట వేయించాలని సూచించారు. ఒక గ్రామంలో 100 నుండి 200 ఎకరాలు ఆయిల్ ఫామ్ పంట వేయిస్తే ఆ గ్రామానికి రూ. 5 లక్షలు అందిస్తానని ప్రకటించారు. వి బి జి, ఆర్ ఏ ఎం జి పథకం ద్వారా ఇంకుడు గుంతలు తప్పక తవ్వించాలని చెప్పారు. మార్కెట్ లో కూరగాయలకు డిమాండ్ ఉన్న రీత్యా కూరగాయల సాగు పెంచేలా రైతులను ప్రోత్సహించాలన్నారు. 3 జిల్లాలో తాగునీటి సమస్య రాకుండా అందుబాటులో ఉన్న నీటి వనరులను సద్వినియోగం చేసుకొని ప్రణాళికాబద్ధంగా సరఫరా చేయాలన్నారు. గ్రౌండ్ వాటర్ లెవెల్ వివరాలను ప్రతి వారం రోజులకు ఒకసారి పర్యవేక్షించాలని సూచించారు. మండలాల వారిగా పాడి పశువులను పెంచుకోవడానికి అర్హత ఉన్న రైతుల నుండి దరఖాస్తును స్వీకరించి జాబితాను అందిస్తే అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి పాడిపశువుల యూనిట్లు అందేలా చూస్తామన్నారు. వి బి జి, రాంజీ పథకం, తెలంగాణ జలసిరి పథకాల ద్వారా పామ్ పౌండ్స్ నిర్మాణం చేసి నీటి సంరక్షణ చేపట్టి భూగర్భ జలాలను పెంచుతూ రైతులకు లబ్ది కలిగేలా పనులు చేపట్టాలన్నారు. ఇంకుడు గుంతలను చేపడుతూ ఎల్ నీ నో సమస్యను జాతీయ విపత్తుగా గుర్తుంచుకునేలా కార్యక్రమాలు చేపడతామన్నారు. అధికారులు సమన్వయంతో పనిచేస్తూ ఉండాలని, కేంద్ర బృందాలు వస్తే సమస్యలు వారికి క్షుణ్ణంగా వివరించాలన్నారు. ఏప్రిల్ నుండి వ్యవసాయ శాఖ అధికారులు, జిల్లా కలెక్టర్లు వరి వేయవద్దని రైతులకు అవగాహన కల్పించినప్పటికీ కొంతమంది రైతులు వరి వేస్తున్నారని, అలా వేయడం వల్ల నష్టపోతారని తెలియజేశారు. ఈ సమీక్ష సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను అధికారులు క్షేత్రస్థాయిలో అమలు చేయాలన్నారు. అనంతరం మూడు జిల్లాల కలెక్టర్లు మాట్లాడారు. ఆరుతడి పంటలు పండించేలా రైతులను ప్రోత్సహిస్తామని, ఇప్పటికే నివేదిక సిద్ధం చేశామని అన్నారు.గ్రామ సర్పంచ్, రైతుల సమక్షంలో సమావేశాలు నిర్వహించి ప్రభుత్వ ఆదేశాలను పాటించేలా పర్యవేక్షణ చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ,ఉద్యానవన, పశుసంవర్ధక, రెవెన్యూ, మున్సిపల్, గ్రామీణ అభివృద్ధి, ఇరిగేషన్, మిషన్ భగీరథ, గ్రౌండ్ వాటర్, పంచాయతీరాజ్, విద్యుత్ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.









## 70 వేల ఉద్యోగాలు ఇచ్చినట్లు నిరూపిస్తే

# రాజకీయ సన్యాసం తీసుకుంటా




**ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్‌కు**
**బీఆర్ఎస్ నేత, మాజీ ఎమ్మెల్యే**
**కోరుకంటి చందర్ సవాల్**

**గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో**
**బహిరంగ చర్చకు సిద్ధమని ప్రకటన**

**వాస్తవం : గోదావరిఖని**

తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కనీసం 10 వేల ఉద్యోగాలకు సంబంధించిన నోటిఫికేషన్ కూడా విడుదల చేయలేదని అలాంటప్పుడు 70 వేల ఉద్యోగాలు ఇచ్చామని రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ ప్రచారం చేయడం ప్రజలను తప్పుదోవ పట్టించడమేనని బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ విమర్శించారు కాంగ్రెస్ ప్రభుత్వం రెండున్నరఏళ్లలో 70 వేల ఉద్యోగాలకు నోటిఫికేషన్లు జారీ చేసి నియామకాలు పూర్తి చేసినట్లు నిరూపిస్తే తాను రాజకీయ సన్యాసం తీసుకోవడానికి సిద్ధమని ఆయన ప్రకటించారు.గురువారం గోదావరిఖని ప్రెస్ క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉద్యోగాల అంశంపై ముఖ్యమంత్రి ఉప ముఖ్యమంత్రి మంత్రులు చెబుతున్న లెక్కలకు ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ వ్యాఖ్యలకు ఎలాంటి పొంతన లేదన్నారు రాష్ట్ర పరిస్థితులపై అవగాహన లేకుండానే ఎమ్మెల్యే మాట్లాడుతున్నారని విమర్శించారుబీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్న సమయంలోనే దాదాపు 60 వేల ఉద్యోగాలకు సంబంధించిన నోటిఫికేషన్లు విడుదల చేశామని కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఆ నోటిఫికేషన్ల ద్వారా ఉద్యోగాలు వచ్చినా వాటిని కాంగ్రెస్ సాధనగా చెప్పుకోవడం సరైంది కాదన్నారు ఉద్యోగాల నియామకాలపై ఎప్పుడైనా గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో బహిరంగ చర్చకు తాము సిద్ధమని ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ కూడా సిద్ధంగా రావాలని సవాల్ విసిరారుబీఆర్ఎస్ పాలనలో లక్షా 60 వేల ఉద్యోగాలు కల్పించామని పేర్కొన్న చందర్ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై విమర్శలు చేసే నైతిక హక్కు రాజ్ ఠాకూర్‌కు లేదన్నారు కేటీఆర్‌ను రాజీనామా చేయాలని వ్యాఖ్యానించడం హాస్యాస్పదమని ఎద్దేవా చేశారు రాష్ట్రంలో సాగునీటి పరిస్థితిపై కూడా చందర్ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శించారు రెండున్నరేళ్ల క్రితం గోదావరి నది సముద్రాన్ని తలపించేలా ఉండేదని ప్రస్తుతం ఎండిపోయిన పరిస్థితి నెలకొందని ఆరోపించారు కన్నేపల్లి పంప్ హౌస్ ద్వారా నీటి సరఫరా ప్రారంభించేలా ముఖ్యమంత్రితో మాట్లాడి చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్‌కు సూచిస్తూ ప్రజల సమస్యల పరిష్కారంపై దృష్టి పెట్టాలని రాజకీయ ప్రచారాల కోసం అనవసర వ్యాఖ్యలు చేయడం మానుకోవాలని హితవు పలికారు.


# బూతులను అలానే ప్రచురించవచ్చా?



ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉంటూ ఆయా సమాచారాలను చేరవేయడమే మీడియా ప్రధాన బాధ్యత. మరి ఎలాంటి సమాచారాన్ని చేరవేయాలన్నదే ముఖ్యం.ఒకప్పుడు మనిషిని కుక్క కరిస్తే వార్త కాదు.. కుక్కే మనిషిని కరిస్తే వార్త అనే నానుడి ఉండేది. అంటే దీనర్థం ప్రత్యేకత అని అర్థం. అత్యంత సాధారణ విషయాలకన్నా ప్రత్యేకత ఉన్న విషయా లకే ప్రాధాన్యత ఇచ్చేవారన్నమాట. కానీ నేడు ప్రపంచం మారింది. మొత్తం డిజిటల్ యుగం నడుస్తోంది. ఈ పరిస్థితుల్లో నిత్యం సమాజంలో నెలకొన్న ప్రతీ అంశం వార్తలుగా దర్శనమిస్తున్నాయి. చివరికి ఒక వ్యక్తి రోజువారి దైనందిక జీవితంలో జరిగే ప్రతీ విషయాన్ని సమాజంతో పంచుకుంటున్నారు. ఈ పరిస్థితి ఒకింత ఆశ్చర్యం కల్గించేదే అయినా అంతిమంగా ఏది వార్త? అనే విషయాన్ని గమనించి గుర్తించడంలోనే ఒక విలేకరి ప్రతిభకు నిదర్శనంగా ఉంటుంది. రోజూ సమాజంలో మన చుట్టుపక్కల ఎన్నో పరిణామాలు చోటుచేసుకుంటూనే ఉంటాయి. అలా జరిగే పరిణాల్లో ఏది ప్రజా ప్రయోజనం? ఏది స్వప్రయోజనం? అనే అంశం మీద వార్తని గుర్తించ వచ్చు. ఒక వ్యక్తో నేతనో దైవదర్శనం చేసుకుంటే అది స్వప్రయోజనమే..అది ఎంతమాత్రం ప్రజాప్రయోజనం కాదు. కానీ ఇటీవల చాలామంది పాత్రికేయులు ఓ నేతనో లేక ఓ ప్రముఖుడో దైవదర్శనం చేసుకుంటే దాన్ని వార్తగా పరిగణిస్తున్నారు. ఇక ఒక వ్యక్తో లేక నేతనో లేక ప్రముఖుడో ఎవరైనా సరే 'చలికి అల్లాడుతున్న అభాగ్యులకు దుప్పట్లో లేక రగ్గులను పంపిణీ చేస్తే అది ఖచ్చితంగా ప్రజా ప్రయోజనమే' ఈ విషయాన్ని వార్తగా పరిగణించాల్సిందే. అదే విధంగా ఒక వ్యాపారస్తుడు తన వ్యాపారాభివృద్ధికి ఏదైనా షాప్‌ని ప్రారంభించారనుకుందాం..ఆ విషయాన్ని వార్తగా పరిగణించాలా? లేదా? అనే సందేహం ఉంటుంది. అయితే ఈ పరిస్థితుల్లో రెండు రకాలుంటాయి. ఒకటి ప్రారంభించే షాప్ విషయంలో కేవలం లాభాపేక్ష ఉంటే అది ప్రజాప్రయోజనం ఎంత మాత్రం కాదు. ఇక రెండోది.. ఉదాహరణకు ప్రజలకు ఉపయోగపడే మీ సేవ..లేదా విద్యుత్ బిల్లులు చెల్లింపులు లేక సబ్సిడీపై విత్తనాలు అందించే షాప్‌ని ప్రారంభిస్తే ఇందులో వ్యాపార ప్రయోజనాలున్నా.. ప్రజలకు తమ దగ్గరలో సేవలు అందించే కార్యక్రమం కావున అది ముమ్మాటికి ప్రజాప్రయోజనం కిందనే పరిగణించి వార్తగా పరిగణించాలి. ఒక విషయాన్ని వార్తగా పరిగణించే విషయంలో అనేక అంశాలు దోహదపడుతుంటాయి.. ఉదాహరణకు

1.ప్రజాప్రయోజనం
2.ప్రజలకు ఖచ్చితంగా చేరాల్సిన సమాచారం
3.సంఘటనలు
4.వైవిధ్యం
5.రాజకీయ,సామాజిక,ఆర్థిక, సాంఘీక పరిణామాలు
6.ప్రభుత్వ కార్యక్రమాలు

ఇలా అనేక అంశాలలోని ముఖ్య ఘట్టాలను వార్తలుగా గుర్తించాలి. వార్తని పరిగణలోకి తీసుకునే సందర్భంలో కొన్ని విషయాలను గమనంలోకి తీసుకోవాలి.. తాజాదనం ముఖ్యమైనది..వార్తలు తాజా తాజాగా ఉండాలి..అప్పుడే దొరికిన తాజా చేపల మాదిరిగా ఉండాలి.కాలాతీతం అయితే చేపలు కుళ్లిపోయి తినడానికి పనికిరానట్లే కాలాతీతం అయిన వార్తల పరిస్థితి కూడా అంతే వాటిని చదివే విషయంలో పాఠకులు పట్టించుకోరు. అదే విధగా వార్తల్లో విశ్వసనీయత ముఖ్యం. ఒక రోడ్డు ప్రమాదంలో 20 మంది మృతిచెందితే సేకరించే సమాచారంలో ఎలాంటి తేడా ఉండరాదు.విశ్వసనీయత లేని వార్తలను అందించే మీడియాలు కాలక్రమంలో ప్రజల విశ్వసనీయతను కోల్పోతాయి. అదేవిధంగా వార్తలను సమాజానికి అందించే క్రమంలో మనం వాడే భాష సమాజం మీద తప్పక ఉంటుంది. అందుకే ఒక్కటంటే ఒక్క అసభ్య పదజాలం కానీ లేక బూతర్థం లేక తప్పుడు సమాచారం కానీ ఇవ్వరాదు.ఉదాహరణకు ఒక ప్రతిపక్ష నేత ఓ సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి లేదా మరెవరినో తీవ్రంగా అసభ్య పదజాలంతో దూషించారనుకుంటే ఆయన మాట్లాడిన అసభ్య పదజాలం లేదా వ్యాఖ్యలను పాత్రికేయులు వార్త అంటూ యథాతథంగా అందించాలా ? లేక విశాల సమాజ ప్రయోజన దృష్ట్యా ఆ నేత మాటలను పక్కకు పడేయాలా? అనే సందేహం పలువురిలో ఉన్నది. అయితే విశాల సమాజ ప్రయోజనాల దృష్ట్యా సదరు నేత మాట్లాడిన అసభ్యపదజాలాన్ని ఎడిటింగ్ చేసి ఇలా ప్రచురించాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది..' ఆదివారం హైదరాబాద్‌లో నిర్వహించిన సమావేశంలో ప్రతిపక్షనేత మాట్లాడుతూ..రాష్ట్ర ముఖ్యమంత్రిపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.ఒక దశలో ప్రభుత్వ పాలనపై పరుషపదజాలాన్ని కూడా వాడారు. రాయలేని భాషలో తిట్లదండకాన్ని అందుకున్నారు' అని కూడా రాయవచ్చు. అంతేతప్ప సంచలనం కోసమో లేక రేటింగ్స్, వీక్షకుల కోసమే సదరు ప్రతిపక్ష నేత వాడిని సభ్య పదజాలాన్ని యథాతథంగా బ్రేకింగ్..బ్రేకింగ్ అంటూ ఇవ్వడం నిజంగా సమాజానికి చెడు చేసేదే.ఈ విషయాన్ని పాత్రికేయ వృత్తిలో కొనసాగేవారంతా ఖచ్చితంగా గుర్తించాల్సిన అవసరం ఉన్నది.ఇక పరిశోధనాత్మక పాత్రికేయం పేరిట వ్యక్తులను, వ్యవస్థలను టార్గెట్ చేయకుండా సమాజహితం కోరే పరిశోధనాత్మక పాత్రికేయాన్ని చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది. ఉదాహరణకు ఒక వ్యక్తి నిర్మించే అనుమతులు లేని కట్టడం మీద




పదేపదే వార్తలను రాయడం కన్నా ప్రజలకు తాగునీరు లేదా సాగు నీరు అందించే చెరువులు లేదా కుంటలు ఆక్రమించుకుని ఎలాంటి అనుమతులు లేకుండా నిర్మితమవుతున్న అక్రమ కట్టడాలు లేదా కాలుష్యాల మీద వార్తలను ప్రచురిస్తే అందులో విశాల సమాజ ప్రయోజనం ఉంది కావున అలాంటి వార్తలను పరిగణలోకి తీసుకుని తప్పిదాలపై ప్రభుత్వం చర్యలు తీసుకునే అవకాశం ఉంటుంది. అలాగే వేలాది మంది ప్రజలకు మేలు చేసిన వార్తగా పాఠకులు గుర్తించడంతో ఆ వార్తను ప్రచురించిన మీడియా సంస్థ గౌరవం మరింత ఇనుమడిస్తుంది. అదేవిధంగా విలేకరులు సేకరించే వార్తలు లేదా కథనాలు ప్రభుత్వాలకు మేలుకొల్పుగా ఉండాలి. ఉదాహరణకు..జూన్ రెండో వారంలో పాఠశాలలు పున:ప్రారంభం అవుతాయి. దాదాపు 45 రోజులు పాఠశాలలకు సెలవు దినాలు ఉండటంతో చాలా ప్రభుత్వ పాఠశాలల్లో సరియైన నిర్వహణ లేకనో మరేదో కారణంతోనే తరగతుల గదుల ప్రాంగణంలో పిచ్చిమొక్కలు మొలిచి విషసర్పాలు,పురుగులు తరగతి గదుల్లో విద్యార్థులు కూర్చునే బెంచీల కిందనో మూత్రశాలల్లోనే చేరి ఉంటాయి. ఈ విషయంలో ఒకటికి రెండు సార్లు పాఠశాల సిబ్బంది గమనించి పరిసరాలను శుభ్రం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది.అయితే కొంతమంది సిబ్బంది నిర్లక్ష్యంతో పాఠశాల ఆవరణాలను తగిన రీతిలో శుభ్రం చేయకపోవడంతో ప్రతి యేడు చిన్నారులు ఎక్కడో ఓ చోట విషసర్పాలు,పురుగుల బారిన పడి మృత్యువాతపడుతున్నారు. అదేవిధంగా వేసవి సెలవుల్లో విద్యార్థులు ఈత సరదాతో మృత్యువాత పడుతున్నారు. సంక్రాంతి సెలవుల్లో పతంగుల సరదాతో ఎందరో చిన్నారులు ప్రమాదాలకు బలవుతున్నారు. ఇలాంటి విషయాలు ఎన్నో ఉన్నాయి. ఈ విషయాలన్నింటిపై విలేకర్లు మేల్కొలుపు వార్తలను, కథనాలను ప్రచురితం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది. జరగబోయే ప్రమాదాలపై ప్రతి విలేకరి విస్తృతంగా ఆయా అంశాల మీద ప్రజల్లో,ప్రభుత్వంలో అవగాహన కల్పించే విధంగా వార్తలను ప్రచురిస్తే ప్రమాదాలను అరికట్టగలిగే అవకాశం ఉంటుంది.అదేవిధంగా సీజనల్‌గా వార్తలను గమనించాల్సిన అవసరం ఉన్నది. ఎప్పటికప్పుడు వాతావారణ సమాచారాన్ని అందిస్తే ఎంతో శ్రమకోర్చి సాగు చేస్తున్న వ్యవసాయదారులు తమ వ్యవసాయ సాగు పద్ధతుల్లో కావాల్సిన మార్పులు చేర్పులు చేసుకునే అవకాశం ఉన్నది. అదేవిధంగా ఖరీఫ్, రబీ సీజన్‌లలో రైతులకు ఉపయోగపడే సమాచారాన్ని అంటే సబ్సిడీ విత్తనాలు..నకిలీ విత్తనాలు.. క్రిమిసంహారక మందులు.. ఎరువులు..వాతావరణ సమాచారం..ధాన్యం కొనుగోళ్లు ఇలా అనేక అంశాల మీద వారికి తగిన విధంగా అవగాహన కల్పించే విధంగా వార్తలను సేకరించాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది. అలాగే వర్షాకాలం ప్రారంభం సమయంలో దోమల బెడదతో అనేక వ్యాధులతో ప్రజలు అగచాట్లు పడుతుంటారు.వివిధ రకాల ప్రాణాంతక వ్యాధులతో మృత్యువాత పడుతుంటారు.ఈ పరిస్థితులపై ప్రజలు, ప్రభుత్వాలకు దిక్సూచిగా ఉండే వార్తలను పరిగణలోకి తీసుకోవాలి. అదేవిధంగా పట్టణాల్లో మ్యాన్‌హోల్స్ ప్రమాదాలు ఎన్నో జరుగుతున్నాయి. ఇలాంటి ఘటనలపై హెచ్చరికలతో కూడిన వార్తలను విలేకర్లు తమ ప్రాధాన్యతగా గమనంలోకి తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది. ఇలా అనేక అంశాలు వార్తల సేకరణ మీద ప్రభావం చూపెడతాయి. విశాలమైన సమాజంలో ఏది వార్త ? ఏది వార్త కాదు? అనే సూక్ష్మాన్ని అర్థం చేసుకోవాలంటే అంతిమంగా ప్రజాప్రయోజనానికే మొదటి ప్రాధాన్యత ఇవ్వడమే జర్నలిం అనే పదానికి అర్థంగా చెప్పవచ్చు.

..................

**మానసాని కృష్ణా రెడ్డి**
**9618616110**
**8074124190**

........................

KR
కే.ఆర్ 'శైలి'
పాత్రికేయ పాఠశాల
9618616110
8074124190

# డబుల్ బెడ్ రూమ్ లా ?...

# ఇవి దండకారణ్యాలా?

**ఇండ్ల చుట్టూ ఏపుగా పెరిగిన పిచ్చి చెట్లు**

**రోడ్లు, మంచినీటి వసతి లేక కాలనీవాసుల తిప్పలు**

**వాస్తవం : మందమర్రి :**

మంచిర్యాల జిల్లా మందమర్రి పట్టణంలో రాష్ట్ర ప్రభుత్వం ఉండడానికి ఇల్లు లేని నీరు పేద ప్రజలకు డబుల్ బెడ్ రూములు కేటాయించి దాదాపు రెండు సంవత్సరాలు కావస్తున్నప్పటికీ.. ఆ కాలనీలకు వెళ్లేందుకు సరైన రోడ్లు లేవు .కనీసం తాగడానికి మంచినీటి వసతి లేక కాలనీవాసులు ఇబ్బందులు పడుతున్నారు. ఇండ్ల చుట్టూ ఏపుగా పెరిగిన పిచ్చి మొక్కలు దండకారణ్యంగా మారి పేద ప్రజల గుండెల్లో దడ పుట్టిస్తున్నాయి. ఏ క్షణం ఏ పాము కాటేస్తుందో.. ఏ విష పురుగు ఇంట్లో చేరుతుందో అని భయం గుప్పెట్లో ప్రజలు జీవనం గడుపుతున్నారు. వీరి దీనగాథను ఆలకించడానికి వస్తున్న కొంతమంది పట్టణ నేతలు ఇదిగో రోడ్డు, అదిగో మంచినీళ్లు, అని హామీలు ఇచ్చి మభ్యపెడుతున్నప్పటికీ.. ఇప్పటికీ ..ఆ హామీలు నెరవేరడం లేదని కాలనీ వాసులు ఆరోపిస్తున్నారు. వర్షాకాలంలో పాములు ఇంట్లోకి వస్తున్నాయని, చిన్నపిల్లలను కొద్దిసేపు విడిచి పెట్టాలంటే భయమేస్తుందని కాలనీవాసులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.కనీస వసతులు లేని గృహాలను నిరుపేదలమైన మాకు ఎందుకు ఇచ్చారని వారు ముక్తకంఠంతో అధికార పార్టీ నేతలను ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా కాలనీవాసుల దారి ,నీటి కష్టాలను తీర్చి, ఇండ్ల ఇరువైపులున్న చెట్ల పొదలను తొలగించవలసిందిగా మున్సిపాలిటీ వారిని చేతులెత్తి వేడుకుంటున్నారు








# నాచావుకు ప్రధాని నరేంద్ర మోదీ కారణం

**సూసైడ్ నోట్ రాసి యువకుడి ఆత్మహత్య**





**వాస్తవం : ఎల్లారెడ్డిపేట**

ఎల్లారెడ్డిపేట మండలంలోని రాచర్ల గొల్లపల్లి గ్రామానికి చెందిన వంశీ అనే యువకుడు ఆత్మహత్యకు పాల్పడ్డాడు. తన చావుకు ప్రధాని నరేంద్ర మోదీ కారణమంటూ సూసైడ్ నోట్ రాసినట్లు సమాచారం.ఎస్ఐఆర్ ఫారంపై రాసినట్లు ఉన్న ఆ నోట్‌లో తన ఆత్మహత్యకు కేవలం ప్రధాని నరేంద్ర మోదీనే కారణమని, తన చావుకు ఎవరినీ నిందించవద్దని పేర్కొన్నట్లు తెలుస్తోంది.సమాచారం అందుకున్న ఎల్లారెడ్డిపేట పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని, మృతదేహాన్ని సిరిసిల్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# విద్యారంగ సమస్యలు పట్టని పాలకులు

**ఏఐఎస్ఎఫ్**

**జాతీయ ఉపాధ్యక్షులు ఎన్ఎం స్టాలిన్**

**వరంగల్‌లో ఏఐఎస్ఎఫ్ చలో కలెక్టరేట్**

**వాస్తవం : హనుమకొండ**

విద్యారంగ సమస్యలు పట్టని పాలక వర్గాలు ఉన్నాయని, రాష్ట్ర సర్కారు పెండింగ్ ఫీజులు చెల్లింపులు చెయ్యకపోతే విద్యార్థుల చదువులు కొనసాగేదెలా అని, 27 వేల ప్రభుత్వ పాఠశాలను 4 వేల కస్టర్‌గా తగ్గించడం కాదని, ఉన్న ప్రభుత్వ బడుల సమస్యలు పరిష్కరించాలని, కాంగ్రెస్ తెచ్చిన పథకానికి తానే తూట్లు పొడుస్తుందని, ఫీజు బకాయిలు విడుదల చేయకుంటే ప్రభుత్వంపై ఉద్యమం తప్పదని ఏఐఎస్ఎఫ్ జాతీయ ఉపాధ్యక్షులు ఎన్ ఎ స్టాలిన్ హెచ్చరించారు. విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని, పెండింగ్ స్కాలర్ షిప్, ఫీజు రియంబర్స్‌మెంట్ విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఏఐఎస్ఎఫ్ వరంగల్ జిల్లా సమితి ఆధ్వర్యంలో ఏకశిలా పార్కు నుండి వరంగల్ జిల్లా కలెక్టర్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి కలెక్టరేట్ ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రభుత్వ విద్యను నిర్లక్ష్యం చేస్తూ విద్యార్థులను విద్యకు దూరం చేసే కుట్ర చేస్తున్నాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండున్నర సంవత్సరాలు నేటికీ విద్యా శాఖ మంత్రిని కేటాయించకపోవడం అనేది చాలా బాధాకరమని, రాష్ట్రంలో ముఖ్యమంత్రి దగ్గరనే విద్యాశాఖను పెట్టుకొని తెలంగాణ రాష్ట్రంలో విద్యారంగ సమస్యలను, విద్యార్థులు పడుతున్న ఇబ్బందులను పరిష్కరించకపోవడం చాలా విచారకరమని అన్నారు. ఈ రెండున్నర సంవత్సరాల కాలంలో విద్యారంగ సమస్యలు ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్న చందంగా ఉన్నాయని అన్నారు. విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు.





లేని పక్షంలో విద్యార్థుల ఆగ్రహానికి రాష్ట్ర ప్రభుత్వం గురి కాక తప్పదని వారు హెచ్చరించారు. అనంతరం కలెక్టర్ కార్యాలయంలో జిల్లా రెవెన్యూ అధికారి ఎం. విజయ లక్ష్మికి వినతి పత్రం ఇచ్చారు. ఈ ధర్నా కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శి దిడ్డి పార్థసారథి, ల్యాదల్ల శరత్, నాయకులు మే కల అభిరామ్, జిలకర కార్తీక్, జి. సురేష్, ప్రశాంత్, రెండావుల రాజేష్, పెనుకుల మధు, వేముల శ్రీకాంత్, పెండ్యాల రాజుకుమార్, మహమ్మద్ యాసిన్, ముత్యాల కౌశిక్ పాల్గొన్నారు.

**పోచమ్మ తల్లి దేవాలయాన్ని**

# అద్భుతంగా నిర్మిస్తాం

**ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్**



**వా స్తవం : గోదావరిఖని**

గోదావరిఖని పట్టణంలోని మెయిన్ చౌరస్తాలోని పోచమ్మ తల్లి ఆలయాన్ని రామగుండం ఎమ్మెల్యే ఎంఎస్ రాజ్ ఠాకూర్ గురువారం దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేవాదాయ శాఖ ద్వారా సుమారు రూ. 40 లక్షల నిధులతో పోచమ్మ తల్లి దేవాలయాన్ని సర్వాంగ సుందరంగా భక్తుల ఆకాంక్షలకు అనుగుణంగా అభివృద్ధి చేస్తామని తెలిపారు. ఆలయ నిర్మాణంలో నాణ్యతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తామని అవసరమైతే అదనపు నిధులు సమకూర్చి పనులను పూర్తి చేస్తామని స్పష్టం చేశారు.పోచమ్మ తల్లి ఆలయం ఈ ప్రాంత ప్రజల ఆధ్యాత్మిక విశ్వాసానికి ప్రతీక భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించేలా ఆధునిక సదుపాయాలతో ఆలయాన్ని అద్భుతంగా నిర్మిస్తాం నిర్మాణ వ్యయంలో ఎలాంటి వెనుకడుగువేయం అని ఎమ్మెల్యే పేర్కొన్నారు.అనంతరం పోచమ్మ తల్లి దేవాలయ నూతన నిర్మాణానికి సంబంధించిన నమూనా చిత్రాన్ని (మోడల్ డిజైన్) ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రామగుండం నగర మేయర్ మహంకాళి స్వామి, ఆర్జీ-1 జీఎం లలిత్ కుమార్, కార్పోరేషన్ అధ్యక్షుడు బొంతల రాజేష్, కార్పొరేటర్లు పాల్గొన్నారు.

## పాలకుర్తి మండలంలో కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ

**వాస్తవం , పాలకుర్తి, జూలై,23.**



రామగుండం నియోజకవర్గం శాసన సభ్యులు ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ గురువారం పాలకుర్తి మండలానికి చెందిన 25, మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి మరియు షాదీ ముబారక్ పథకాల చెక్కులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ, పేద మరియు మధ్య తరగతి కుటుంబాల ఆడబిడ్డల వివాహాలకు ఆర్థిక భరోసా కల్పించడమే రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యమని అన్నారు. అర్హులైన ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాల ప్రయోజనాలు పారదర్శకంగా అందేలా ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాలకుర్తి కమండల సర్పంచ్‌లు, సంబంధిత శాఖల అధికారులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వరంగల్‌లో ఫుడ్ పాయిజనింగ్ ఘటనలపై కఠిన చర్యలు తీసుకుంటాం

**ఎంపీ కడియం కావ్య**



**వాస్తవం : వరంగల్ ఉమ్మడి జిల్లా**

వరంగల్ జిల్లాలో వరుసగా వెలుగుచూస్తున్న ఫుడ్ పాయిజనింగ్ ఘటనలపై అప్రమత్తంగా ఉండాలని ఎంపీ కావ్య అధికారులను ఆదేశించారు. ప్రజల ఆరో గ్యంతో చెలగాటం ఆడే వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని స్పష్టం చేశారు. యువత ఎక్కువగా ఇష్టపడే షావర్మతో పాటు జిల్లాలో నిర్వహిస్తున్న ఫుడ్ యూనిట్లు, హోటళ్లు, నిల్వ కేంద్రాలు, వివిధ ఆహార పరిశ్రమల్లో నాణ్య తా ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు. నిబంధనలను ఉల్లంఘించి ప్రజల ప్రాణాలను ప్రమాదంలోకి నెట్టే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎంపి కావ్య హెచ్చరించారు. ప్రజలకు సురక్షితమైన, నాణ్యమైన ఆహారం అందేలా సంబంధిత శాఖలు నిరంతరం తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు.

# మహిళల కోరిక మేరకు ముప్పిరితోటకు బస్సు

**ప్రభుత్వ విప్ విజయరమణారావు**



**వాస్తవం , పెద్దపల్లి, జులై, 23**

రెండున్నర ఏళ్ల క్రితం ఎన్నికల్లో మహిళలకు ఇచ్చిన హామీ మేరకు ముప్పిరితోట గ్రామానికి బస్సు సౌకర్యం కల్పిస్తున్నట్లు ప్రభుత్వ విప్పు ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు పేర్కొన్నారు. గురువారం ముప్పిరి తోటలో డిపో మేనేజర్ కవిత తో కలిసి విప్ విజయ రమణారావు గోదావరిఖని నుండి ముప్పిరితోట మీదుగా గర్రెపల్లి వరకు నడిచే ఆర్టీసీ బస్సును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్య చరిత్రలో ఎన్నో ప్రభుత్వాలు, ఎందరో పాలకులు వచ్చినప్పటికీ పెద్దపల్లిలో ఆర్టీసీ డిపో ఏర్పాటుకు ప్రయత్నించిన దాఖలాలు లేవన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఒప్పించి మెప్పించడం వల్లే 2024 డిసెంబర్ లో పెద్దపల్లిలో నిర్వహించిన బహిరంగ సభలో బస్సు డిపో ఏర్పాటుకు ప్రకటన చేశారని చెప్పారు. రానున్న రెండు మాసాల్లో దేవి నవరాత్రుల ఉత్సవాల్లో పెద్దపల్లిలో బస్సు డిపోను ప్రారంభం చేసుకొని నియోజకవర్గ ప్రజలకు మెరుగైన ప్రయాణ సౌకర్యాలను కల్పిస్తామన్నారు. మాటతప్పే అలవాటు లేదని, ప్రజల అవసరాలను గుర్తించి నిరంతరం పనిచేస్తానని చెప్పారు. రూ.12కోట్ల నిధులతో ఈ గ్రామం మీదుగా నిర్మాణం చేపడుతున్న డబుల్ రోడ్డు పనులను రెండు మాసాల్లో పూర్తి చేయిస్తానన్నారు. గ్రామాల్లో ఇల్లు లేని ప్రతి పేదవారికి ఇందిరమ్మ ఇల్లు, ఆరు మాసాల్లో రాష్ట్రంలో మూడు లక్షల పింఛన్లు ప్రభుత్వం మంజూరు చేయనుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి సర్పంచ్ మారం రాయమల్లు, తహసిల్దార్ యాకన్న, ఎంపీడీవో భాస్కర్ రావు, నాయకులు రామిడి వెంకట్రామిరెడ్డి,సమా రాజేశ్వర్ రెడ్డి , సంతోష్ రావు,వెంకటేశ్వర రావు, దేవురాజు, లాలయ్య,పలు గ్రామాల సర్పంచులు, మహిళలు ఆర్టీసీ అధికారులు పాల్గొన్నారు.

## హనుమకొండలో రోడ్ల దుస్థితిపై కాంగ్రెస్ ఆందోళన

**గుంతల వద్ద వినూత్న నిరసన**

**వాస్తవం : వరంగల్ ఉమ్మడి జిల్లా**



రాంపూర్ గాంధీనగర్ పరిధిలోని టీఎస్‌సీసీ పరిధిలో ఉన్న 1, 2, 44, 45, 46, 55, 56, 64, 65, 66 డివిజన్లలో నెలకొన్న రోడ్ల దుస్థితిపై కాంగ్రెస్ నాయకులు వినూత్నంగా నిరసన తెలిపారు. రహదారులపై ఏర్పడిన భారీ గుంతల కారణంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గుంతల వద్ద నల్లరంగు వేసి, బ్యానర్లు, ప్లకార్డులు ప్రదర్శిస్తూ ప్రభుత్వం, సంబంధిత అధికారుల నిర్లక్ష్యాన్ని నిరసించారు. వెంటనే దెబ్బతిన్న రహదారులను మరమ్మతులు చేసి ప్రజలకు సురక్షిత రవాణా కల్పించాలని డిమాండ్ చేశారు.నిరసనలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ, వర్షాకాలంలో గుంతల కారణంగా ప్రమాదాలు పెరుగుతున్నాయని, ప్రజల ప్రాణాలకు ముప్పు ఏర్పడుతోందని అన్నారు. సమస్యను వెంటనే పరిష్కరించకపోతే ఆందోళనలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ స్థానిక నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

## పల్లెల్లో పాము కాట్లు..పట్టణాల్లో యాంటీ వీనమ్‌లు

# మరణాలను అరికట్టేదెలా?



డాక్టర్ కోలాహలం రామ్ కిశోర్
9849328496

భారతదేశంలో ప్రతి వర్షాకాలం ప్రారంభమయ్యే సరికి గ్రామీణ జీవితాన్ని మరో మౌన విపత్తు వెంటాడుతుంది. అది వరదలు కాదు, అంటువ్యాధులు కాదు... పాము కాట్లు. పొలాల్లో పనిచేసే రైతులు, కూలీలు, రాత్రివేళ బయట నిద్రించే ప్రజలు, పశువుల కాపరులు, చిన్నారులు ఈ ప్రమాదానికి ఎక్కువగా గురవుతుంటారు. పాము కాటు వైద్యపరంగా పూర్తిగా చికిత్స చేయగల అత్యవసర పరిస్థితి అయినప్పటికీ, సరైన సమయంలో చికిత్స అందక ప్రతి సంవత్సరం వేలాది మంది ప్రాణాలు కోల్పోతున్నారు. ఇది ప్రకృతి కారణంగా జరిగే మరణం మాత్రమే కాదు; ఆరోగ్య వ్యవస్థలోని లోపాలకు కూడా ప్రతిబింబం.ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రకారం, ప్రపంచ వ్యాప్తంగా ప్రతి సంవత్సరం సుమారు 54 లక్షల మంది పాముకాటుకు గురవుతున్నారు. వీరిలో 18 లక్షల నుంచి 27 లక్షల మందికి విషపూరిత పాముల కాటు వల్ల విషప్రభావం (ఎన్‌వెనమింగ్) ఏర్పడుతుంది. ప్రతి సంవత్సరం సుమారు 81 వేల నుంచి 1.38 లక్షల మంది వరకు మరణిస్తుండగా, మరో 4 లక్షల మందికి పైగా శాశ్వత వైకల్యాలు, అవయవ నష్టం లేదా జీవితాంతం ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. ప్రపంచంలో పాము కాట్ల వల్ల అత్యధిక మరణాలు సంభవించే దేశాలలో భారతదేశం మొదటి స్థానంలో ఉంది. శాస్త్రీయ పరిశోధనల ప్రకారం, భారతదేశంలో ప్రతి సంవత్సరం సుమారు 58 వేల మంది వరకు పాము కాటు కారణంగా మరణిస్తున్నట్లు అంచనా. కొన్ని తాజా అధ్యయనాలు ఈ సంఖ్యలో ప్రాంతాలవారీగా హెచ్చుతగ్గులు ఉన్నప్పటికీ, ప్రపంచ పాము కాటు మరణాల్లో అత్యధిక వాటా భారతదేశానిదేనని స్పష్టం చేస్తున్నాయి.ఈ మరణాల్లో అత్యధిక భాగం గ్రామీణ ప్రాంతాల్లోనే జరుగుతోంది. కారణం పాములు గ్రామాల్లో ఎక్కువగా ఉండటం మాత్రమే కాదు; ప్రమాదం జరిగిన తర్వాత బాధితుడిని ఆసుపత్రికి చేర్చేలోపే విలువైన సమయం వృథా కావడం. విషపూరిత పాము కాటు తర్వాత తొలి గంటలు అత్యంత కీలకం. ఈ సమయంలో యాంటీవీనమ్ అందితే ప్రాణాలు కాపాడే అవకాశం గణనీయంగా పెరుగుతుంది. తెలుగు రాష్ట్రాలు కూడా ఈ సమస్య నుంచి మినహాయింపు కావు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో వ్యవసాయాధారిత జీవనం, వరి, పత్తి, మిర్చి, చెరకు సాగు, వర్షాకాలంలో పొలాల్లో పెరిగే పొదలు, నీటిమడుగులు, ఎలుకల అధిక సంఖ్య వంటి కారణాలతో పాము కాట్లు తరచుగా నమోదవుతుంటాయి. ముఖ్యంగా శ్రీకాకుళం, విజయనగరం, అల్లూరి సీతారామరాజు, ఏలూరు, తూర్పు-పశ్చిమ గోదావరి, నల్లమల పరిసరాలు, ఆదిలాబాద్, భద్రాద్రి కొత్తగూడెం, ములుగు, మహబూబాబాద్, నాగర్‌కర్నూల్ వంటి అటవీ, వ్యవసాయ ప్రాంతాల్లో ప్రమాదం ఎక్కువగా ఉంటుంది.

భారతదేశంలో ప్రధానంగా ప్రాణాంతకంగా పరిగణించే "బిగ్ ఫోర్" విషపాములు-నాగుపాము (ఇండియన్ కోబ్రా), కామన్ క్రైట్, రస్సెల్స్ వైపర్, సా-స్కేల్డ్ వైపర్. ప్రస్తుతం ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఉపయోగిస్తున్న పాలీవ్యాలెంట్ యాంటీవీనమ్ ప్రధానంగా ఈ నాలుగు జాతుల విషానికి వ్యతిరేకంగా పనిచేసేలా తయారవుతుంది. దేశంలో యాంటీవీనమ్ ఉత్పత్తి జరుగుతున్నప్పటికీ, అది అవసరమైన ప్రతి గ్రామీణ ఆరోగ్య కేంద్రానికి సమానంగా చేరడం లేదు. కొన్నిచోట్ల నిల్వలు తక్కువగా ఉండటం, కొన్నిచోట్ల శీతలీకరణ సదుపాయాలు లేకపోవడం, మరికొన్నిచోట్ల శిక్షణ పొందిన సిబ్బంది కొరత సమస్యను మరింత తీవ్రమం చేస్తున్నాయి.ప్రస్తుతం యాంటీవీనమ్ ప్రధానంగా జిల్లా ఆసుపత్రులు, ఏరియా ఆసుపత్రులు, కమ్యూనిటీ హెల్త్ సెంటర్లు , కొంతమంది ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు వద్ద అందుబాటులో ఉంటుంది. కానీ గ్రామానికి దగ్గరలోని ఆరోగ్య ఉపకేంద్రం లేదా గ్రామ పంచాయతీ స్థాయిలో అది అరుదుగా మాత్రమే లభిస్తుంది. ఇదే అత్యంత పెద్ద లోపం.పాము కాటు జరిగిన తర్వాత గ్రామాల్లో ఇప్పటికీ అనేక అపోహలు కొనసాగుతున్నాయి.గాయంపై బిగిగా తాడు కట్టడం, గాయం కోయడం, విషం నోటితో పీల్చడం, మంత్రాలు వేయించడం, నిమ్మరసం లేదా మూలికలు రాయడం వంటి చర్యలు శాస్త్రీయంగా ప్రయోజనం లేకపోగా మరింత ప్రమాదకరంగా మారవచ్చు. ఈ అపోహల వల్ల ఆసుపత్రికి చేరడంలో ఆలస్యం అవుతుంది.పాము కాటుకు గురైన వ్యక్తిని వెంటనే ప్రశాంతంగా ఉంచాలి. కాటు పడిన అవయవాన్ని ఎక్కువగా కదలకుండా స్థిరంగా ఉంచాలి. బిగువైన ఉంగరాలు, గాజులు, చెప్పులు ఉంటే తొలగించాలి. వీలైనంత త్వరగా సమీప వైద్యశాలకు తరలించాలి. శ్వాస ఇబ్బంది, వాంతులు, కళ్లపాపలు వాలిపోవడం, తీవ్రమైన నొప్పి, రక్తస్రావం వంటి లక్షణాలు కనిపిస్తే అది అత్యవసర పరిస్థితిగా గుర్తించాలి. పాము కాట్లు ప్రధానంగా గ్రామాల్లోనే జరుగుతుంటే, ప్రాణాలు కాపాడే యాంటీవీనమ్ ఎందుకు పట్టణ ఆసుపత్రుల్లో మాత్రమే ఉండాలి?గ్రామ పంచాయతీ కార్యాలయం, గ్రామ ఆరోగ్య కేంద్రం లేదా ఆరోగ్య ఉపకేంద్రంలో కనీస యాంటీవీనమ్ నిల్వ ఉండే విధంగా ప్రభుత్వం వ్యవస్థను రూపొందించాలి. ప్రతి గ్రామానికి ఒక అత్యవసర ఆరోగ్య ప్రణాళిక ఉండాలి. యాంటీవీనమ్‌తో పాటు అవసరమైన అత్యవసర మందులు, ఆక్సిజన్, ప్రాథమిక జీవరక్షక పరికరాలు కూడా అందుబాటులో ఉండాలి.అయితే యాంటీవీనమ్ ఒక శక్తివంతమైన ఔషధం. కొందరికి తీవ్రమైన అలర్జీ (అనాఫైలాక్సిస్) వచ్చే అవకాశం ఉంటుంది. అందువల్ల దాన్ని ఇవ్వడానికి సరైన శిక్షణ, అత్యవసర పర్యవేక్షణ అవసరం. కాబట్టి ప్రతి గ్రామంలో శిక్షణ పొందిన ఆరోగ్య సిబ్బంది లేదా గుర్తింపు పొందిన వైద్య సిబ్బంది ఉండే విధంగా ప్రభుత్వం ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టాలి. గ్రామ సచివాలయ ఆరోగ్య సిబ్బంది, ఏఎన్ఎంలు, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లు, మండల వైద్య బృందాలు, అత్యవసర సేవల సిబ్బందికి క్రమం తప్పకుండా శిక్షణ ఇవ్వాలి. గ్రామాల్లో సేవలందించే ఆర్ఎంపీలను కూడా అధికారిక శిక్షణా కార్యక్రమాల్లో భాగస్వామ్యం చేసి, ప్రాథమిక గుర్తింపు, బాధితుడిని సురక్షితంగా తరలించే విధానాలపై అవగాహన కల్పించాలి.ప్రతి గ్రామ పంచాయతీలో "స్నేక్‌బైట్ రెస్పాన్స్ టీమ్" ఏర్పాటు చేయాలి. ఇందులో ఆశా కార్యకర్త, ఏఎన్ఎం, గ్రామ కార్యదర్శి, శిక్షణ పొందిన యువకులు, అంబులెన్స్ సమన్వయకర్త ఉండాలి. అత్యవసర కాల్ వచ్చిన వెంటనే బాధితుడిని తక్షణమే చికిత్స కేంద్రానికి తరలించే విధంగా వ్యవస్థ పనిచేయాలి.రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతి జిల్లాలో పాము కాటు మ్యాపింగ్ చేయాలి. ఏ మండలాల్లో ఎక్కువ కేసులు వస్తున్నాయో గుర్తించి, అక్కడ యాంటీవీనమ్ నిల్వలను పెంచాలి. వర్షాకాలానికి ముందు ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక అమలు చేయాలి. ప్రతి పాఠశాలలో, రైతు భరోసా కేంద్రంలో, గ్రామ సభల్లో పాము కాటు నివారణపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి.జిల్లా కలెక్టర్లు ప్రతి వర్షాకాలానికి ముందు ఆరోగ్య, పంచాయతీరాజ్, అటవీ, వ్యవసాయ శాఖలతో సమన్వయ సమావేశాలు నిర్వహించి, అవసరమైన నిల్వలు సిద్ధంగా ఉన్నాయో లేదో పరిశీలించాలి. ప్రతి



ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో యాంటీవీనమ్ నిల్వ, శిక్షణ పొందిన సిబ్బంది, రిఫరల్ వ్యవస్థపై నెలవారీ సమీక్ష ఉండాలి.మండల స్థాయిలో 24 గంటల అంబులెన్స్ సేవలు సమర్థంగా పనిచేయాలి. గ్రామాల నుంచి ఆసుపత్రికి చేరే సమయాన్ని తగ్గించడానికి ప్రత్యేక రవాణా ప్రణాళిక రూపొందించాలి. దూర ప్రాంతాల కోసం మోటార్‌బైక్ అంబులెన్స్‌లు లేదా స్థానిక అత్యవసర రవాణా విధానాలను కూడా పరిశీలించవచ్చు. గ్రామ పంచాయతీలు పొదలు తొలగించడం, చెత్త పేరుకుపోకుండా చూడడం, ఎలుకల నియంత్రణ, వీధి దీపాల నిర్వహణ, వర్షాకాల అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం వంటి నివారణ చర్యలను చేపట్టాలి. రైతులు పొలాల్లో పనిచేసేటప్పుడు గమ్‌బూట్లు, మందపాటి చేతి తొడుగులు ఉపయోగించేలా ప్రోత్సహించాలి. రాత్రివేళ టార్చ్‌లైట్ లేకుండా బయట నడవకూడదని ప్రచారం చేయాలి.భారతదేశం ప్రపంచానికి ఔషధాలను సరఫరా చేసే దేశంగా పేరు పొందింది. కోట్లాది టీకాలు తయారు చేసిన దేశం. అలాంటి దేశంలో పాము కాటు వంటి పూర్తిగా చికిత్స చేయగల అత్యవసర పరిస్థితి వల్ల వేలాది మంది మరణించడం ఆందోళన కలిగించే విషయం. ఇది వైద్య విజ్ఞానం లోపం కాదు; ఆరోగ్య సేవలు గ్రామ స్థాయికి చేరకపోవడమే అసలు సమస్య.ఒక పాము కాటు మరణం కేవలం ఒక కుటుంబ సభ్యుడి మరణం కాదు. అది ఆ కుటుంబ ఆర్థిక భద్రతకు, పిల్లల భవిష్యత్తుకు, గ్రామ సమాజానికి కలిగే తీవ్ర నష్టం. ఈ మరణాల్లో గణనీయమైన భాగాన్ని నివారించవచ్చు. అందుకు అవసరమైంది సమయానికి యాంటీవీనమ్, శిక్షణ పొందిన సిబ్బంది, వేగవంతమైన రవాణా, ప్రజల్లో శాస్త్రీయ అవగాహన. ప్రతి గ్రామ పంచాయతీలో యాంటీవీనమ్ అందుబాటులో ఉండే రోజు వచ్చినప్పుడే పాము కాటు మరణాలపై నిజమైన విజయం సాధించినట్టవుతుంది. గ్రామీణ భారతదేశ ఆరోగ్య భద్రతకు అది ఒక చారిత్రక సంస్కరణ అవుతుంది.

---

## విద్యా వ్యవస్థలో సంస్కరణలు

# రాజకీయ స్వార్థమా? భావి భారత శ్రేయోభివృద్ధికా?



డా. సూర్యదేవర రామకృష్ణ
9490754169

భారతదేశానికి స్వాతంత్య్రం సిద్ధించి ఏడు దశాబ్దాల సుదీర్ఘ కాలం దాటినా, మన దేశంలోని విద్యా రంగం ఇప్పటికీ ఒక ముగింపు లేని అసమగ్ర ప్రయోగశాలగానే మిగిలిపోవడం అత్యంత విచారకరం. ప్రతీ ఐదేళ్లకోసారి ఎన్నికల ప్రచార భేరీ మోగగానే, రాజకీయ పక్షాలు ఓటర్లను ఆకట్టుకోవడానికి వినూత్నమైన ఆకర్షణీయ హామీలతో ముందుకు వస్తాయి. ఉచిత ల్యాప్‌టాప్‌లు, ఉచిత సైకిళ్లు, ఉచిత టాబ్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ వంటి పథకాలను ప్రకటిస్తూ వేదికలపై హోరెత్తిస్తాయి. అయితే, ఈ ఆర్భాటపు ప్రచారాల వెనుక పాఠశాలల్లో బోధనా నాణ్యత, ఉపాధ్యాయుల నైపుణ్యాభివృద్ధి, పాఠ్యాంశాల ఆధునీకీకరణ, తరగతి గదుల్లో కనీస మౌలిక సదుపాయాల కల్పన వంటి అత్యంత ప్రాథమికమైన అంశాల ప్రస్తావన ఎక్కడా వినిపించదు. ఇది కేవలం అనుకోకుండా జరుగుతున్న పొరపాటు కాదు, దీని వెనుక ఒక పక్కా రాజకీయ వ్యూహం దాగి ఉందనేది నిగ్గుతేలిన సత్యం. విద్యను దేశ భవిష్యత్తును తీర్చిదిద్దే ఒక సుదీర్ఘమైన దీర్ఘకాలిక పెట్టుబడిగా చూడాల్సిన ప్రభుత్వాలు, దానిని స్వల్పకాలిక ప్రయోజనాలను అందించే ఓటు బ్యాంకు సాధనంగా దిగజార్చడం అత్యంత శోచనీయం.

**ఎన్ఈపీ 2020 అమలు: సిద్ధాంతంలో సమగ్రం, ఆచరణలో శూన్యం:**

2020 సంవత్సరంలో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన జాతీయ విద్యా విధానం (నేప్ ) ఒక విప్లవాత్మకమైన దార్శనికతతో రూపొందించబడింది. మాతృభాషా బోధనకు ప్రాధాన్యం ఇవ్వడం, ప్రాథమిక పాఠశాల స్థాయి నుంచే వృత్తి విద్యను అనుసంధానించడం, పాత 10o2 విధానాన్ని రద్దు చేసి 5o3o3o4 కొత్త విద్యా నిర్మాణాన్ని తీసుకురావడం, మార్కుల వేట నుంచి మదింపు విధానాన్ని విశ్లేషణాత్మక మూల్యాంకనం వైపు మళ్లించడం వంటి సంస్కరణలు కాగితంపై ఎంతో అద్భుతంగా కనిపిస్తాయి. కానీ, క్షేత్రస్థాయికి వచ్చేసరికి ఈ విధాన అమలు తీవ్రమైన రాజకీయ సంక్షోభంలో చిక్కుకుంది. కేంద్రంలో ఉన్న అధికార పార్టీ ప్రవేశపెట్టిన విధానం అనే ఒకే ఒక్క రాజకీయ కారణంతో ప్రతిపక్షాలు అధికారంలో ఉన్న అనేక రాష్ట్రాలు దీనిని కంటితుడుపు చర్యగా చూస్తున్నాయి లేదా పూర్తిగా వ్యతిరేకిస్తున్నాయి. మరికొన్ని రాష్ట్రాలు ఈ విధానాన్ని అమల్లోకి తెస్తున్నట్లు పైకి గంభీరంగా ప్రకటనలు గుప్పిస్తూ, లోపల మాత్రం ఎటువంటి మౌలిక వసతులు కల్పించకుండా కాలయాపన చేస్తున్నాయి. ఫలితంగా దేశ వ్యాప్తంగా విద్యా విధాన అమలులో తీవ్రమైన అసమానతలు, వ్యత్యాసాలు తలెత్తుతున్నాయి. ఒక రాష్ట్రం నుంచి మరో రాష్ట్రానికి మారే నిరుపేద, మధ్యతరగతి కుటుంబాల విద్యార్థులు పాఠ్యప్రణాళికల మధ్య పొంతన లేక తీవ్ర గందరగోళానికి గురవుతున్నారు. ఇక్కడ విచారించాల్సిన విషయమేమిటంటే, ఏ ఒక్క రాజకీయ పార్టీ కూడా ఈ లోపానికి మినహాయింపు కాదు. అధికారంలో ఎవరు ఉన్నా, విద్యను తమ స్వార్థ రాజకీయాల కోసం వాడుకోవడానికే మొదటి ప్రాధాన్యం ఇస్తున్నాయి. ఒక ప్రభుత్వం ప్రారంభించిన మంచి విద్యా కార్యక్రమాలను, తర్వాతి ప్రభుత్వం రాగానే కేవలం రాజకీయ కక్షసాధింపు చర్యలతో నిలిపివేయడం మన దేశంలో పరిపాటిగా మారింది.

**నిధుల కేటాయింపులు: కాగితాల్లో కేటాయింపులు, క్షేత్రస్థాయిలో కోతలు:**

మొత్తం స్థూల దేశీయోత్పత్తి (జీడీపీ )లో కనీసం 6 శాతం నిధులను విద్యారంగానికి కేటాయించాలని కొఠారీ కమిషన్ దశాబ్దాల కిందటే స్పష్టమైన సిఫారసు చేసింది. కానీ ఈ రోజుకీ ఆ లక్ష్యం నెరవేరని ద్రాక్షగానే ఉండిపోయింది. చాలా రాష్ట్రాల్లో విద్యా బడ్జెట్‌లో కేటాయించే అతిపెద్ద మొత్తం కేవలం ఉపాధ్యాయుల, సిబ్బంది జీతభత్యాలు మరియు నిర్వహణ ఖర్చులకే సరిపోతోంది. ఇక పాఠశాలల్లో నాణ్యమైన మౌలిక వసతుల కల్పన, డిజిటల్ తరగతి గదుల ఏర్పాటు, శాస్త్ర సాంకేతిక ప్రయోగశాలల అభివృద్ధి కోసం ప్రత్యేకించిన నిధులు తరచూ మార్గమధ్యంలోనే దారి మళ్లుతున్నాయి.సర్వశిక్షా అభియాన్, సమగ్ర శిక్షా అభియాన్ వంటి కేంద్ర ప్రభుత్వ పథకాల ద్వారా రావాల్సిన నిధులు సకాలంలో విడుదల కాకపోవడం, లేదా రాష్ట్రాలు తమ మ్యాచింగ్ గ్రాంట్లను కేటాయించడంలో నిర్లక్ష్యం వహించడం వల్ల అనేక బడులు మూతపడే స్థితికి చేరుకుంటున్నాయి. ఇప్పటికీ వేలాది ప్రభుత్వ పాఠశాలల్లో బాలికలకు ప్రత్యేక మరుగుదొడ్లు, స్వచ్ఛమైన తాగు నీరు, ఆడుకోవడానికి విద్యార్థులకు మైదానాలు లేకపోవడం అగ్రరాజ్యంగా ఎదుగుతున్నామంటున్న మన దేశానికి ఒక మచ్చ. అయితే, ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రచారం కోసం దినపత్రికల్లో ఇచ్చే ప్రకటనలకు, నాయకుల భారీ హోర్డింగులకు మాత్రం వందల కోట్ల రూపాయల బడ్జెట్ క్షణాల్లో సిద్ధమవుతుంది. కనిపించే, తక్షణ ఓట్లను రాల్చే ఉచిత వస్తువుల పంపిణీపై ఉన్న శ్రద్ధ, రేపటి తరాన్ని నిర్మించే నాణ్యమైన విద్యా వ్యవస్థపై లేకపోవడమే ఈ సంక్షోభానికి ప్రధాన మూలకారణం.

**నియామకాల అక్రమాలు, పాఠ్యాంశాల్లో రాజకీయం:**

పాఠశాల విద్యాశాఖలో రాజకీయ జోక్యం ఈనాడు ఒక సర్వసాధారణ విషయంగా మారింది. ఉపాధ్యాయ నియామక ప్రక్రియలు, పదోన్నతులు, బదిలీల వ్యవహారాలు రాజకీయ నాయకుల దయాదాక్షిణ్యాలపై ఆధారపడి నడుస్తున్నాయనే ఆరోపణలు పుష్కలంగా ఉన్నాయి. ఉపాధ్యాయ అర్హత పరీక్షల్లో పేపర్ లీకేజీలు, నియామకాల్లో కుంభకోణాలు తరచూ వెలుగులోకి వస్తూ లక్షలాది మంది నిరుద్యోగ యువత ఆశలపై నీళ్లు చల్లుతున్నాయి. ప్రతిభ కలిగిన అభ్యర్థులు వీధుల్లో ధర్నాలు చేస్తుంటే, అర్హత లేనివారు రాజకీయ అండదండలతో విధుల్లో చేరుతున్నారనే విమర్శలు బలంగా వినబడుతున్నాయి.మరొక ప్రధానమైన సమస్య పాఠ్యాంశాల మార్పు. ప్రభుత్వాలు



మారిన ప్రతిసారీ పాఠ్యపుస్తకాల్లో చరిత్ర, సామాజిక శాస్త్రం, సాంస్కృతిక పాఠాలను తమ రాజకీయ సిద్ధాంతాలకు అనుగుణంగా మార్చడం లేదా తొలగించడం నిత్య కృత్యమైంది. విద్యావేత్తలు, మానసిక నిపుణుల సలహాల కంటే రాజకీయ నాయకుల సైద్ధాంతిక ప్రయోజనాలే పాఠ్యాంశాల రూపకల్పనను నిర్ణయిస్తున్నాయి. దీనివల్ల విద్యార్థులకు నిష్పాక్షికమైన, శాస్త్రీయమైన జ్ఞానం లభించడం లేదు.

**మారాల్సింది వైఖరి : పరిష్కార దిశగా అడుగులు :**

ఈ తీవ్రమైన సంక్షోభం నుంచి మన విద్యా రంగాన్ని కాపాడుకోవాలంటే తక్షణమే సమూల మార్పులు చేపట్టాల్సిన అవసరం ఉంది.స్వతంత్ర విద్యా రక్షణ ప్రాధికార సంస్థను ఏర్పాటుఅత్యవసరం ,విద్యా విధానాలు రాజకీయాల ప్రభావానికి గురికాకుండా ఉండేందుకు రాజ్యాంగ బద్ధమైన స్వతంత్ర విద్యా రక్షణ ప్రాధికార సంస్థను ఏర్పాటు చేయాలి.పారదర్శక నియామకాలు చేయాలి ఉపాధ్యాయుల ఎంపిక, బదిలీలను పూర్తిగా సాంకేతిక పరిజ్ఞానంతో, రాజకీయ ప్రమేయం లేకుండా పారదర్శకంగా నిర్వహించాలి. జవాబుదారీతనం ఉండేటట్లు పాఠశాలల నిధుల వ్యయంపై స్థానిక ప్రజలు, తల్లి దండ్రుల కమిటీలతో సామాజిక ఆడిటింగ్ నిర్వహించడం తప్పనిసరి చేయాలి. ప్రజా సమీకరణ తో విద్య అనేది కేవలం ప్రభుత్వాల బాధ్యత మాత్రమే కాదు, తల్లి దండ్రులు, ఉపాధ్యాయ సంఘాలు, పౌర సమాజం ఐక్యంగా నిలబడి నాణ్య మైన విద్యను హక్కుగా డిమాండ్ చేయాలి. రాజకీయ నాయకులు తమ స్వల్పకాలిక ఎన్నికల లబ్ధిని పక్కనబెట్టి, విద్యను జాతి పునర్నిర్మాణానికి ప్రాథమిక పునాదిగా భావించినప్పుడే భారతీయ విద్యా వ్యవస్థకు విముక్తి లభిస్తుంది. లేకపోతే మేనిఫెస్టోలలో రంగురంగుల హామీలుగా మిగిలే విద్య, దేశ భవిష్యత్తును అంధకారంలోకి నెట్టేసే ప్రమాదం ఉంది.

# వైభవ్ రికార్డు హాఫ్ సెంచరీ





## ఎట్టకేలకు టీమిండియాకు తొలి విజయం

టీ20ల్లో వరసగా ఆరు ఓటములతో అవమానపడ్డ భారత జట్టు గెలుపు బాట పట్టింది. అనుకున్నట్టే జింబాబ్వే పర్యటనను భారీ విజయంతో ఆరంభించి సిరీస్‌లో ముందంజ వేసింది. 126 పరుగుల స్వల్ప ఛేదనలో వైభవ్ సూర్యవంశీ(50) మెరుపు ఇన్నింగ్స్‌తో అంతర్జాతీయంగా మొదటి అర్ధ శతకం నమోదు చేయగా.. ఇషాన్ కిషన్(35) దంచేశాడు. 11 ఓవర్లకే స్కోర్ వంద దాటేయగా.. తిలక్ వర్మతో కలిసి కెప్టెన్‌గా శ్రేయాస్ అయ్యర్(28 నాటౌట్) లాంఛనం ముగించాడు. ఏడు వికెట్లతో గెలుపొందిన భారత్ 1-0తో ఆధిక్యంలోకి దూసుకెళ్లగా.. కెప్టెన్‌గా అయ్యర్ తొలి విజయాన్ని రుచి చూశాడు.స్వదేశంలో ఇటీవలే బంగ్లాదేశ్‌పై టెస్టు సిరీస్ విజయం, టీ20లో గెలుపుతో జోరు మీదున్న జింబాబ్వేకు గట్టి షాకిచ్చింది భారత్. తొలుత బౌలర్ల ప్రదర్శనతో 125కే కట్టడి చేసిన టీమిండియా.. స్వల్ప లక్ష్యాన్ని 13.2 ఓవర్లలోనే ఉఫ్‌మనిపించింది. ఇంగ్లండ్ గడ్డపై విఫలమైన ఓపెనర్ వైభవ్ సూర్యవంశీ(50) పిడుగల్లే రెచ్చిపోగా చూస్తుండగానే చిన్నపాటి లక్ష్యం మంచుముక్క కంటే వేగంగా కరిగిపోయింది. ఇన్నింగ్స్ రెండో ఓవర్లోనే రెండు సిక్సర్లు, ఫోర్ బాదిన సూర్యవంశీ ఐపీఎల్ తరహా విధ్వంసాన్ని కళ్లకు కట్టాడు. మరో ఓపెనర్ అభిషేక్ శర్మ(1) త్వరగా ఔటయ్యాక.. సూర్యవంశీ మరింత రెచ్చిపోయాడు.ముజరబనిని బాదేస్తూ.. 5వ ఓవర్లో రెండు ఫోర్లు, సిక్సర్ కొట్టి అర్ధ శతకానికి చేరువయ్యాడు. ఇషాన్ కిషన్(35) సైతం మూడు ఫోర్లు సంధించగా 6 ఓవర్లకే స్కోర్ 68కి చేరింది. ఆ తర్వాతి ఓవర్లోనే డబుల్స్‌తో 18 బంతుల్లోనే హాఫ్ సెంచరీ అందుకున్న వైభవ్.. వెంటనే ఔటయ్యాడు. అనంతరం.. కెప్టెన్ శ్రేయాస్ అయ్యర్(28 నాటౌట్) జతగా కిషన్ చెలరేగాడు. వీరిద్దరు ధనాధన్ ఆడి 11 ఓవర్లకే స్కోర్ వంద దాటించారు. ఇషాన్ ఔటైనా.. వైస్ కెప్టెన్ తిలక్ వర్మ(6 నాటౌట్) సాయంతో అయ్యర్ లాంఛనం ముగించాడు. 7 వికెట్లతో గెలుపొందిన భారత్ మూడు మ్యాచ్‌ల సిరీస్‌లో ఆధిక్యంలోకి వెళ్లింది.టాస్ ఓడిన ఆతిథ్య జట్టుకు ఆదిలోనే షాకిచ్చాడు మయాంక్ యాదవ్(2-18). దాదాపు రెండేళ్ల తర్వాత టీ20ల్లో పునరాగమనం చేసిన మయాంక్ మొదటి ఓవర్లోనే డేంజర్ బ్రియాన్ బెన్నెట్(0)ను సున్నాకే ఔట్ చేశాడు.. అదే ఊపులో మోర్స్‌ను డగౌట్ చేర్చాడు. మరో ఎండ్‌లో ప్రిన్స్ యాదవ్(2-19), సికిందర్ రజా(4)ను శివం దూబే ఔట్ చేయగా 32కే నాలుగు వికెట్లు కోల్పోయింది జింబాబ్వే.వంద లోపే చాపచుట్టేసిలా కనిపించిన రజా బృందాన్ని వెస్లీ మధీవెరె(39), రియాన్ బురి(26)లు ఆదుకున్నారు. దూబేను టార్గెట్ చేసి వీరు బౌండరీలతో స్కోర్ బోర్డును ఉరికించారు. ఆఖర్లో మరుమణి(27 నాటౌట్) ధాటిగా ఆడడంతో ఆతిథ్య జట్టు స్కోర్ వంద దాటింది. ఈ ముగ్గురు రాణించడంతో నిర్ణీత ఓవర్లలో జింబాబ్వే 7 వికెట్ల నష్టానికి 125 రన్స్ కొట్టింది

# తల్లికి వందనం - ప్రతి తల్లికి గౌరవం

**37165 మంది తల్లుల ఖాతాల్లోకి 76.65 కోట్ల సొమ్ము జమ**

**కూటమి పాలనలో మహిళా సాధికారతకు మరో మైలురాయి**




**వాస్తవం : డి. హీరేహాళ్ జూలై 23**

ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను వరుసగా అమలు చేస్తూ కూటమి ప్రభుత్వం మరో కీలక సంక్షేమ కార్యక్రమాన్ని విజయవంతంగా అమలు చేసింది. రాష్ట్ర వ్యాప్తంగా ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన తల్లికి వందనం పథకం ద్వారా ప్రతి విద్యార్థి వెనుక ఉన్న తల్లి త్యాగానికి ప్రభుత్వం గౌరవం తెలిపింది. పిల్లల విద్యకు ఆర్థిక ఇబ్బందులు అడ్డంకిగా మారకుండా, తల్లికి నేరుగా ఆర్థిక సహాయం అందించడం ద్వారా మహిళా సాధికారతకు ప్రభుత్వం మరో బలమైన అడుగు వేసింది.రాయదుర్గం నియోజక వర్గంలో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే కాల్వ శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం ఘనంగా అమలైంది. తల్లికి వందనం పథకం ద్వారా నియోజకవర్గ వ్యాప్తంగా 58,959 మంది విద్యార్థులకు ప్రయోజనం చేకూరేలా 37,165 మంది తల్లుల బ్యాంకు ఖాతాల్లో ఒక్కొక్కరికి రూ.13, 000 చొప్పున ప్రభుత్వం నేరుగా 76.65 కోట్ల రూపాయల నగదు జమ చేసింది. ఈ పథకం ద్వారా ప్రభుత్వ ఆర్థిక సహాయం ప్రజలకు చేరి, వేలాది కుటుంబాల్లో ఆనందాన్ని నింపింది. రాయదుర్గం నియోజకవర్గంలోని మధ్యతరగతి, పేద కుటుంబాలకు ఇది గొప్ప భరోసాగా మారింది. పిల్లల చదువుల కోసం అప్పులు చేయాల్సిన పరిస్థితి తగ్గుతుందని, ప్రభుత్వం అందిస్తున్న ఈ సహాయం తమకు ఎంతో ఉపయోగపడుతోందని లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాల్వ శ్రీనివాసులు మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చే దిశగా ముందుకు సాగుతోందని తెలిపారు. పిల్లల చదువులకు ఎలాంటి ఆటంకాలు లేకుండా చూడడం కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, తల్లిని గౌరవించే సమాజమే అభివృద్ధి చెందుతుందని అన్నారు. మహిళా సాధికారత, విద్యాభి వృద్ధి, కుటుంబ సంక్షేమం అనే మూడు లక్ష్యాలను ఒకే పథకం ద్వారా సాధించాలనే ఉద్దేశంతో తల్లికి వందనం కార్యక్రమాన్ని అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. రాయదుర్గం నియోజక వర్గంలో ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ఎమ్మెల్యే కాల్వ శ్రీనివాసులు, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేయడంతో అర్హులైన లబ్ధిదారులకు పారదర్శకంగా నిధులు చేరాయని అధికారులు తెలిపారు.తల్లికి వందనం అమలవుతున్న ఈ పథకం, మహిళల ఆత్మ గౌరవాన్ని పెంపొందించడంతో పాటు విద్యార్థుల భవిష్యత్తుకు భరోసా కల్పిస్తూ కూటమి ప్రభుత్వ సంక్షేమ పాలనకు ప్రతీకగా నిలుస్తోందని ప్రజలు అభిప్రాయపడుతున్నారు.

## ఇందిరమ్మ టవర్స్‌పై

# బీఆర్ఎస్ విష ప్రచారం : పొంగులేటి

(మొదటి పేజీ తరువాయి)

పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రూ. 5 లక్షల సబ్సిడీ అందిస్తోందని వివరించారు. ఇళ్ల కేటాయింపులో 50 శాతం రిజర్వేషన్లు ఉంటాయని తెలిపారు. రిజర్వేషన్లలో మహిళలకు 30 శాతం కేటాయిస్తామని అన్నారు. ఎస్సీ 14 శాతం, ఎస్టీ 5 శాతం, బీసీ 16 శాతం, దివ్యాంగులు 5 శాతం, అవుట్‌సోర్సింగ్/4వ తరగతి ఉద్యోగులు/పారిశుధ్య కార్మికులకు 10 శాతం రిజర్వేషన్ ఉంటుందని చెప్పుకొచ్చారు. ఇళ్ల కోసం మీ సేవ, వాట్సాప్, వెబ్‌సైట్‌ల ద్వారా దరఖాస్తు చేసుకోవాలని ప్రజలకు సూచించారు. మరిన్ని వివరాల కోసం మీ సేవ వాట్సాప్ నంబర్.. 8096958096 ను సంప్రదించాలని మంత్రి పొంగులేటి వివరించారు.

## జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల

# విద్యార్థినీలకు షి టీమ్ అవగాహన సదస్సు

**వాస్తవం , జైపూర్, జూలై 23**

మంచిర్యాల జిల్లా జైపూర్ మండలం ముదిగుంట గ్రామంలోని జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలొ మంచిర్యాల జిల్లా షి టీమ్ ఎస్.ఐ. ఉషారాణి ఆదేశాల మేరకు విద్యార్థినిల భద్రతను పెంపొందించేందుకు, 'షి టీమ్' ఆధ్వర్యంలో జైపూర్ మండలంలోని జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల ముదిగుంటలో జిల్లా షి టీమ్ సిబ్బంది షి టీమ్ మీద అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది.షీ టీమ్ సేవలు,వాటి ఉద్దేశాన్ని గురించి వివరిస్తూ, ఎప్పుడూ అందుబాటులో ఉండే డయల్ 100 లేదా రామగుండం షి టీమ్ వాట్సాప్ నంబర్ 6303923700,మంచిర్యాల షి టీమ్ 8712659385 నంబర్లను ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో షి టీమ్ సిబ్బంది, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# అమ్మో... మన ట్రాఫిక్ ఇంత ఘోరమా?

**'నాకాబందీ'లో వెలుగు చూసిన నమ్మలేని నిజాలు**

**జిల్లావ్యాప్తంగా ఏకకాలంలో పోలీసుల నాకాబందీ**

**వాస్తవం - ఖమ్మం ప్రతినిధి**

డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడుపుతూ పట్టుబడింది 510 మంది, అసలే నెంబర్ ప్లేట్ లేకుండా, మార్చేసిన (నిబంధనలకు విరుద్ధంగా) నెంబర్ ప్లేట్లతో వాహనాలు నడుపుతూ దొరికింది 308మంది, హెల్మెట్ ధరించకుండా తమ వాహనాలు నడుపుతూ దొరికింది 524 మంది, సీటు బెల్ట్ ధరించనివారు 106 మంది... భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఒకే రోజు గురువారం ఏకకాలంలో, కేవలం 2 గంటల వ్యవధిలో జరిపిన తనిఖీలలో భారీగా నమోదైన ఈ సంఖ్యలు రోడ్లపైన మన ప్రయాణాలు, ప్రాణాలు ఏమేరకు భద్రంగా ఉన్నాయనే విషయం చెప్పకనే చెప్తున్నాయి. అందులోనూ ఈ సంఖ్యలు కేవలం పట్టుబడినవారివి మాత్రమే. ఈ తనిఖీలలో పోలీసులకు పట్టుబడకుండా తప్పించుకున్నవారు కూడా ఉన్నారు.... రోడ్డుప్రమాదాల నివారించడం, నేరాలను అదుపు చేయడమే లక్ష్యంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఎస్పీ రోహిత్ రాజు ఆదేశాలతో గురువారం ప్రత్యేకంగా ఏక కాలంలో అన్ని చోట్లా నిర్వహించిన ఈ 'నాకాబందీ'లో నమోదైన ఈ సంఖ్యలు చూస్తేనే మన రోడ్లపై ప్రయాణాలు ఎంత అభద్రతతో కూడి ఉన్నాయనేది అర్థం చేసుకోవచ్చు. ఈ తనిఖీల్లో వాహనాలు నడుపుతూ (నిబంధనలకు విరుద్ధంగా) 14 మంది మైనర్లు కూడా పోలీసులకు దొరికారు. అక్రమంగా సైలెన్సర్ మార్పు చేసిన మరో 4 వాహనాలు గుర్తించిన పోలీసులు తమ తనిఖీల్లో 7 డ్రంకెన్ డ్రైవ్ కేసులు కూడా నమోదు చేసినట్లు వెల్లడించారు. అలాగే అనుమతిలేని 15 వాహనాలతోపాటు, గతంలో చోరీకి గురైన ఓ ద్విచక్రవాహనం కూడా గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. మరో 7 ద్విచక్ర వాహనాలను సీజ్ చేశారు. నిబంధనలు ఉల్లంఘించిన వారి వాహనాలపై 764 స్పాట్ చలాన్లు(జరిమానాల) విధించగా, 1567 వాహనాల నుంచి గత జరిమానా సొమ్ములు వసూలు చేసినట్లు జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఓ ప్రకటనలో పేర్కొన్నారు.జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు గురువారం ఉదయం 8గంటల నుంచి 10గంటల్లోపు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో ఏకకాలంలో ఈ ప్రత్యేక నాకాబందీ నిర్వహించారు. జిల్లా వ్యాప్తంగా అసాంఘిక కార్యకలాపాలకు తావు లేకుండా పటిష్టమైన ప్రణాళికతో వాహనతనిఖీలు, డ్రంకెన్ డ్రైవ్ టెస్టులు, పాత నేరస్తులను కనుగొనడానికి ఫింగర్ ప్రింట్ డివైజెస్ తనిఖీలు నిర్వహించారు. గంజాయి వంటి మత్తు పదార్థాల అక్రమ రవాణా అరికట్టడం, రోడ్డు ప్రమాదాలు నివారించడంలో భాగంగా ఈ తనిఖీలు అన్ని సబ్ డివిజన్ల పరిధిలోని ప్రధాన కూడళ్లు, జాతీయ రహదారులు, ముఖ్య రహదారులు, గ్రామాల్లో కూడా చేశారు.ఈ ప్రత్యేక తనిఖీలలో మొత్తం 3714 వాహనాలను తనిఖీ చేశామని, వీటిలో 2384 ద్విచక్రవాహనాలు, 987 నాలుగు చక్రాల వాహనాలు, 434 లారీలున్నట్లు ప్రకటించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ రోహిత్ రాజు మాట్లాడుతూ, ప్రజలంతా ట్రాఫిక్ నిబంధనలు తప్పకపాటించాలని, హెల్మెట్, సీటుబెల్ట్ ధరించాలని, చెల్లుబాటయ్యే డ్రైవింగ్ లైసెన్స్‌తోనే వాహనాలు నడపాలని సూచించారు. మైనర్లకు వాహనాలివ్వ వద్దని, మద్యం సేవించి వాహనాలు నడపవద్దని ఆయన హెచ్చరించారు. జిల్లాలో నేరాల అదుపు, ప్రజల భద్రత కోసం ఇలాంటి ప్రత్యేక నాకాబందీ కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతాయని తెలిపారు. ఎవరైనా అనుమానాస్పద వ్యక్తులు, వాహనాలు, అసాంఘిక కార్యకలాపాల గురించిన ఏ సమాచారం తెలిసినా వెంటనే పోలీస్ అధికారులకు చేరవేసి, పోలీసుశాఖకు సహకరించాలని జిల్లా ప్రజలకు విజ్ఞప్తి చేశారు.





## కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌ను భర్తరఫ్ చేయాలి

**విద్యాసంస్థల బంద్‌ను విజయవంతం చేయాలని ఏఐఎఫ్‌డీఎస్, ఏఐఎస్ఎఫ్ పిలుపు**




**వాస్తవం : శేరిలింగంపల్లి, జూలై 23 :** మదినాగూడ నుంచి చందానగర్ అంబేద్కర్ విగ్రహం వరకు గురువారం ఏఐఎఫ్‌డీఎస్, ఏఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించి కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా ఏఐఎఫ్‌డీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు పల్లె మురళి, రాష్ట్ర కార్యదర్శి గడ్డం నాగార్జున మాట్లాడుతూ..ఢిల్లీలో పార్లమెంట్ మార్చ్ సందర్భంగా విద్యార్థులు, యువతపై లాఠీచార్జీ, బాష్పవాయువు ప్రయోగం చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. ప్రజాస్వామ్య హక్కుల కోసం పోరాడుతున్న విద్యార్థులపై దమనకాండను వెంటనే నిలిపివేయాలని, ఘటనకు బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌ను ప్రధాని నరేంద్ర మోదీ మంత్రివర్గం నుంచి వెంటనే భర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. న్యూఢిల్లీలో జంతర్‌మంతర్‌లో కొనసాగుతున్న విద్యార్థి ఉద్యమానికి సంఘీభావంగా రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించే విద్యాసంస్థల బంద్‌ను విద్యార్థులు, తల్లిదండ్రులు, మేధావులు విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ శేరిలింగంపల్లి మండల కార్యదర్శి తేజ, ఏఐఎఫ్‌డీఎస్ జిల్లా కార్యదర్శి శ్రీకాంత్, జిల్లా అధ్యక్షుడు అరుణ్, గణేష్, దుర్గాప్రసాద్, ఈశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు.

జర్నలిస్టు సంక్షేమ సంఘం
Red 914/2015
జర్నలిస్టు సంక్షేమమే పరమావధిగా
జర్నలిస్టు హక్కుల కోసం....
వాళ్ల ప్రగతి కోసం... పత్రికా స్వేచ్ఛ కోసం...
సభ్యత్వ నమోదు కోసం సంప్రదించండి సెల్ నెం॥ 9618616110

Publisher, Editor and Owned by Manasani Krishna Reddy, H No 4-81/1, Ramagundam, Elkalpalli, Karimnagar, Telangana - 505208.
Cell No - 8074124190 Editor : MANASANI KRISHNA REDDY